
నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 25 , సెప్టెంబర్ 2024 16 పేజీలు

## గ్రామీణ ప్రాంతాలకు వేరువేరుగా తహసీల్దార్ కార్యాలయాల ఏర్పాటు అవసరం

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



16లో...



# ఆగని అక్రమ మైనింగ్
# దోపిడి

లూటీ అవుతున్న గుట్టలు

- పట్టించుకోని మైనింగ్ అధికారులు
- జాడలేని పర్యావరణ అనుమతులు
- భారీ పేలుళ్ళతో గుట్టల ధ్వంసం
- బ్లాస్టింగ్‌లకు కూడా లేని అనుమతులు
- మూడు వే బిల్లులు, 30 ట్రిప్పులుగా రవాణా

ప్రభుత్వ ఖజానాకు భారీ గండి





అడ్రసు లేని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్

2లో..



# ఫుడ్ క్రిమినల్స్



- కాలం చెల్లిన రసాయనాలు, నాణ్యతలేని నూనెలు
- అపరిశుభ్రమైన వంటగదులలో కేకుల తయారీ
- కల్తీ ఆహార పదార్థాలతో తలెత్తుతున్న అనారోగ్య సమస్యలు
- తనిఖీలు ,పర్యవేక్షణ మరచిన అధికారులు

2లో..

మునుగోడు, 22సెప్టెంబర్, ప్రభాతవార్త:

5లో...

# డెకాయిటి కేసులో ఐదుగురు దొంగల అరెస్టు

- సమాచారం ఇచ్చిన ఆటో డ్రైవర్‌ను సన్మానించిన ఎస్పీ
- నిందితుల నుంచి బంగారం, వెండి స్వాధీనం
- సైంటిఫిక్ ఆధారాలతో కేసు చేదించిన పోలీసులు

సూర్యాపేట, సెప్టెంబర్ 24 - ప్రభాతవార్త:







# దడపుట్టిస్తున్న ధరలు

బంగారమైన సన్న బియ్యం

- పెరుగుతున్న నిత్యవసర వస్తువులు, కూరగాయల ధరలు
- సామాన్యులపై మోయలేని భారం
- ధరల నియంత్రణపై ప్రభుత్వాలు దృష్టి సారించాలంటున్న జనం
- వణికిస్తున్న వంట నూనెల ధరలు
- ధరలు తగ్గించాలని పోరుకు సిద్ధమవుతున్న వామపక్షాలు

ప్రభాతవార్త, సూర్యాపేట :

2లో..

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్య, నాణ్యమైన భోజనాన్ని అందించాలి

నల్లగొండ, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:

16లో...



# దడపుట్టిస్తున్న ధరలు

**ప్రభాతవార్త, సూర్యాపేట :**

రోజురోజుకు ఒకవైపు నిత్యవసర వస్తువులు, మరోవైపు కూరగాయల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. పాలకులు ధరలను నియంత్రించడంలో విఫలమవుతున్నారు. సామాన్యులకు నిత్యవసర, కూరగాయల ధరలు అందుబాటులో లేకుండా పోతున్నాయి. నిత్యము కూలి పని చేసుకుని పచ్తొతరగతి సంపాదించుకునే సామాన్యులు పై భారం పడుతుంది. కూలి పని చేసి రోజు 500 రూపాయలు సంపాదించుకున్నప్పటికి పరికెడు సరుకులు కొనుగోలు చేసుకునే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో వారి జవన విధాన పరిస్థితులు అద్వాన్నంగా తయారయ్యాయి. గత వారం పది రోజుల్లో ఒకసారిగా ధరలు పెరగడంతో ప్రజలు అయోమయం చెందుతున్నారు. మధ్యతరగతి ప్రజలు వస్తువు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. వచ్చే నెలలో దరసరా పండుగ తర్వాత దీపావళి పండుగలు రానున్నాయి. ఈ నేపథ్యంలో నిత్యవసర వస్తువులు, కూరగాయల ధరలు నింగి నంటడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ధరలు పెరుగుతున్నప్పటికి బ్లాక్ మార్కెంటిగ్ను నియంత్రించడంలో సామాన్యులకు తక్కువ ధరకు సరుకులు అందించడంలో ప్రభుత్వము దృష్టి పెట్టకపోవడం అన్యాయం అంటున్నారు. సామాన్యుల జీవనం భారంగా పరిణమించిన తరుణంలో ధరల పెరుగుదల వారిని మరింత ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తుంది. లీటర్ సన్‌ఫ్లవర్ నూనె 105 రూపాయలు ధర పలకగా ప్రస్తుము 125 రూపాయలకు చేరింది. ఒకసారిగా 20 నుండి 30% మేరకు ధరలు పెరగడతో సామాన్యులు ఆలోచనలో పడ్డారు. ఫైన్‌రకం బియ్యం కిలో 70 రూపాయలు ధర పలుకుతుంది. ముందు ముందు మరింత ధర పెరుగుతుందేమోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. టమాటా కిలో 60 రూపాయలకు చేరింది. ఉల్లి కూడా అందే బాటలో ఉంది. సన్నబియ్యం మరింత ప్రియమైంది. పప్పుల ధరలు పెరిగినట్లుగానే సన్నబియ్యం ధరలు కూడా పెరుగుతూ పోతున్నాయి. సన్న రకాల ధాన్యాన్ని క్వింటాలుకు రూ. 2,500 నుండి రూ. 3,000 లకే రైతుల నుండి మిల్లర్లు కొనుగోలు చేస్తున్నారు. సన్న బియ్యానికి డిమాండ్ ఉండటంతో అధిక రేట్లకు విక్రయిస్తున్నారు. బియ్యం మార్కెట్ పై నియంత్రణ లేకపోవడంతో ఇష్టానుసారంగా అమ్ముతున్నారు. శనగపప్పు కిలో 85 రూపాయలు ధర పలకగా ప్రస్తుతం 110 రూపాయలకు చేరింది. మరింత పెరిగే అవకాశం ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పప్పుల ధరలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయి. వంటనూనెలపై దిగుమతి సుంకం 20 శాతం మేరకు పెంచుతూ కేంద్ర ప్రభుత్వము నిర్ణయించడంతో ధరలు ఒక్కసారిగా పెరిగాయి. పొద్దు తిరుగుడు, సోయాబీన్, రిఫైండ్ పామాయిల్, వేరుశనగ నూనెలపై దిగుమతి సుంకం 12.5% నుంచి 32.5%కు పెంచినట్లు కేంద్ర ప్రభుత్వము ఈ మధ్యకాలంలో ప్రకటన చేసింది. ఆ తర్వాత వెంటనే నూనెల ధరలు 20% మేరకు ఒక్కసారిగా పెరిగాయి. వేరుశనగనూనె 170 రూపాయలకు చేరింది. స్టాక్ ఉన్న సరుకులపై కూడా పెరిగిన రేట్లు అమలు చేస్తున్నారు. దీంతో ప్రజలపై మరింత భారం పడుతుంది. విజయ వంట నూనె ధరలు కూడా బాగా పెరిగాయి. స్టాక్ ఉన్న వస్తువులను పాత ధరలకే విక్రయించాలని కేంద్ర ప్రభుత్వము సూచించినప్పటికీ వ్యాపారస్తులు అమలు చేయకపోవడంతో పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ధరలు దసరా పండుగ నాటికి మరింత పెరుగుతాయని ప్రచారం జరుగుతుంది. ఇది ఇలా ఉండగా ఈ నెలలో భారీ వర్షాలు కురవడం వరదలు రావడంతో ఉల్లి, వెల్లుల్లి ధరలు విపరీతంగా పెరిగాయి. రాష్ట్రంలో వెల్లుల్లి కిలో 350 రూపాయలు ధర పలుకుతుండగా, ఉల్లికిలో 60 రూపాయలకు చేరింది. వరదలు, వర్షాలనే పద్యంలో వీటి ధరలు పెంచక తప్పలేదు. వెల్లుల్లి మధ్యప్రదేశ్ రాష్ట్రం నుంచి 30 నుంచి 40% వరకు దిగుమతి చేసుకుంటున్నారు. అంతేకాకుండా వెల్లుల్లి రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, పంజాబ్‌రాష్ట్రాల్లో కూడా పండిస్తారు. వాతావరణ పరిస్థితుల్లో మార్పుల కారణంగా ఆయా రాష్ట్రాల్లో దిగుబడి తగ్గింది. దీంతో వెల్లుల్లి రేటు భారీగా పెరిగింది. మున్ముందు మరింత పెరిగే అవకాశం లేకపోలేదు. ఉల్లి కూడా 60 రూపాయల నుంచి మరింత పెరగవచ్చని భావిస్తున్నారు. కందిపప్పు కిలో 150 నుంచి 180 రూపాయలకు పెరిగింది. పెసరపప్పు కిలో 130 నుంచి 150 రూపాయలకు చేరింది. కూరగాయల విషయానికొస్తే పచ్చిమిర్చి కిలో 120 రూపాయలకు ధర చేరింది. క్యాలిఫ్లవర్ కిలో 150 రూపాయలు ధర పలుకుతుంది. టమాట, బీరకాయ, దోసకాయ, పొట్లకాయ, బెండకాయ, వంకాయ కూరగాయలు కిలో ధర 60 రూపాయలు పలుకుతుంది. చిక్కుడు బీన్స్ కిలో 120 రూపాయలకు చేరింది. ధరలు మాత్రం పెరుగుతూ పోతున్నాయి. తప్ప నియంత్రించడంలో ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నాయని ప్రజల విమర్శిస్తున్నారు. మార్కెట్లో ధరలు విపరీతంగా ఉన్నందున ప్రభుత్వము రేషన్ దుకాణాలు, రైతు బజార్ల ద్వారా తక్కువ ధరలకు ఉల్లిగడ్డలు, ఉప్పు, పప్పులు తదితర నిత్యవసర వస్తువులు సరఫరా చేస్తే బాగుంటుందని ప్రజలు అభిప్రాయదుతున్నారు. రోజురోజుకు కూరగాయల తోటలు సాగు చేసే ఎకరాల సంఖ్య తగ్గుతుంది. సాగు చేసినప్పటికీ వాతావరణ పరిస్థితులు అనుకూలించడకపోవడంతో దిగుబడి తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అంతేకాకుండా దిగుబడి తగ్గిన నేపథ్యంలో దరలు పెంచక తప్పడంలేదు. సామాన్యులపై భారం పడుతుంది. నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని వామపక్షాల ఆధ్వర్యంలో నాయకులు ఆందోళనలు చేస్తున్నారు. ధరలు తగ్గించాలని ఆందోళనలు చేపట్టినప్పటికీ ప్రభుత్వాలు స్పందించడం లేదని వారి విమర్శిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సామాన్యులు నిత్యావసర వస్తువులు, కూరగాయలు కొనుగోలు చేసుకోలేని పరిస్థితి నెలకొంది. నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రజలు పెరిగిన ధరల పట్ల అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో ఎక్కువ శాతం మంది శాఖాహార భోజనంపై ఆసక్తి చూపుతున్నారు. మాంసాహారాన్ని అంతగా తినేందుకు ముందుకు రావడం లేదు. ఈ నేపథ్యంలో కూరగాయలు, నిత్యవసర వస్తువుల ధరలు పెరగడంతో శాఖాహారులు సైతం ఇబ్బందులు ఎదుర్కోక తప్పటం లేదు. ప్రభుత్వాలు స్పందించి వెంటనే పెరిగిన ధరలను నియంత్రించాలని పలువురు కోరుతున్నారు. పెరిగిన ధరలను తగ్గించాలని పేద ప్రజలకు న్యాయం చేసేందుకు వారికి అండగా నిలిచేందుకు వామపక్ష పార్టీలు పోరాటానికి సిద్ధమవుతున్నాయి. ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి ధరలను తగ్గించేందుకు చర్యలు చేపట్టనున్నాయి. ఈ మేరకు కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నాయి.

# ఫుడ్ క్రిమినల్స్

**మునుగోడు,22సెప్టెంబర్,ప్రభాతవార్త:**

మానవ నిత్య జీవితంలో శారీరక శ్రమ తగ్గి ఆరోగ్యం గురించి పట్టించుకునే పరిస్థితి లేకుండా పోతుంది.ప్రస్తుతం జీవన విధానం యాంత్రికం అయిపోయింది.ఆకలి తీర్చుకోవడానికి ఎక్కడ పడితే అక్కడ విరివిగా లభించే జంక్‌ఫుడ్‌ను ఆహారంగా తీసుకుంటున్నాము.ఫలితంగా అనేక వ్యాధులతోపాటు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. ఆకర్షణీయమైన హంగులతో కట్టిపడేసిన బేకరీలు, అందులో రంగు రంగుల తినుబండారాలు చూపరులను ఆకట్టుకుంటూ నోరూరించేలా జంక్‌ఫుడ్. అమాయక ప్రజల తినే కోరికలను ఆసరాగా చేసుకుంటూ బేకరీ యజమానులు ఆహార ప్రమాణాలు పాటించకుండా కల్తీ ఆహారపదార్థాలను తయారు చేస్తూ కల్తీ ఆహార పదార్థాలను తయారు చేస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. ఆహార భద్రత నియంత్రణ అధికారులు పర్యవేక్షణ,తనిఖీలు లేకపోవడంతో నల్లగొండ జిల్లా మునుగోడు మండల కేంద్రంలో బేకరీ వ్యాపారులు ఆడింది ఆట,పాడింది పాటగా,మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యాపారాన్ని కాలం చెల్లిన రసాయనాలను ,నాణ్యతలేని నూనెలు వాడుతూ అడ్డగోలుగా ఆహార కల్తీలకు పాల్పడుతూ ఆర్థిక లాభాదేవిలు ఆర్జిస్తున్నారు ప్రభుత్వం నుండి అనుమతులు పొందకుండానే బేకరీలు నిర్వహిస్తూ ఆహార పదార్థాల కల్తీ చేస్తూ ఫుడ్ సేఫ్టీని గాలికి వదిలేయడంతో ప్రజల ఆరోగ్యానికి కల్తీ ఫుడ్ సవాల్‌గా మారుతోంది.అపరిశుభ్రమైన వంట గదులలో కుళ్లిన కోడిగుడ్లు, సరుకులు,మసాలాలు కాలం చెల్లిన రసాయనాలతో కేకుల తయారీ, మళ్లీ మళ్లీ వాడిన నూనెలు వాడకంతో వ్యాధులను ఆహ్వానిస్తున్నట్లుగా తిన్నోలకు తిన్నంత అనారోగ్యం అన్నట్లుగా ఉంది.పాటించే ప్రమాణాలు హానికరమైనవి,నకిలీవి,నాసిరమైనవి ఇలా మూడు కేటగిరీలుగా విభజిస్తారు. ఇందులో ఏ ఒక్కటి పాటించకున్నా అంతే సంగతులు.ఫుడ్ సేఫ్టీ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం ఆహార ప్రమాణాలు సూచికలో తెలంగాణ రాష్ట్రం 15వ స్థానంలో ఉందంటే వ్యాపారస్తులు నాణ్యత ప్రమాణాలు ఏ స్థాయిలో పాటిస్తున్నారో అంచనా వేసుకోవచ్చు.కల్తీ ఆహారం తీసుకుంటే రోగాలబారిన పడతారని ,బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్‌తో డయేరియా,కడుపునొప్పి,ఎసిడిటీ వంటివి వస్తాయని, వాడిన నూనెలను మళ్లీ మళ్లీ వాడకంతో, ఫుడ్ కలర్ల వినియోగంతో క్యాన్సర్ ,నిల్వ ఉంచిన ఆహారంతో కాలేయ సమస్యలు ,హైపటైటిస్ వంటి తీవ్రమాన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని వైద్యనిపుణులు స్పష్టం చేస్తున్నారు.ఇప్పటికైనా మండల కేంద్రంలోని బేకరీలను తనిఖీలు,పర్యవేక్షణ నిర్వహించి చర్యలు చేపట్టాలని మండల ప్రజలు ఫుడ్ సేఫ్టీ అధికారులను కోరుతున్నారు.

# ఆగని అక్రమ మైనింగ్ దోపిడి

**భువనగిరి, ప్రభాతవార్త :**

ప్రకృతి సహజ సంపద యాదాద్రి జిల్లాలో అక్రమార్కులకు సొత్తుగా మారింది. వారసత్వ హక్కు అన్నట్టుగా కొంతమంది మైనింగ్ దళారులు వ్యవహరిస్తున్నారు. కాగా మైనింగ్ అక్రమ దందా దోచుకున్నోళ్లకు దోచుకున్నంత అన్నట్టుగా సాగుతోంది. అక్కడ అడ్డు చెప్పరు. అలాగే వారు ఉండరు. ఇదే అదునుగా క్వారీల నిర్వహకులు ఇష్టానుసారంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. కాగా మామూళ్ళ మత్తులో అధికారులు జోగుతుంటే అడ్డదారిలో దళారులు తమ అక్రమ దందాను మూడు బిల్లులు .. 30 ట్రిప్పులు అన్నట్టుగా సాగిస్తున్నారు. ఈ అక్రమ దందాతో రూ.కోట్ల సహజ సంపదను కొంతమంది దళారీలు క్వారీల పేరుతో కొళ్ళగొడుతున్నారు. కాగా, ఈ దందాను పర్యవేక్షిస్తూ కట్టడి చేయాల్సిన అధికారులు క్రషర్ నిర్వాహకులు ఇచ్చే మామూళ్ళ మత్తులో జోగుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రూ.కోట్లు వెచ్చించి ప్రజా రవాణా కోసం ప్రభుత్వం నిర్మించిన రహదారులు సైతం ధ్వంసం అవుతున్నాయి. పర్మిట్ దందా పేరుతో నిర్వహకులు అధికారులను పక్కదారి పట్టిస్తుండగా అక్రమ దందాతో అవస్థలు పడుతున్న జనం అధికారులకు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం విమర్శలకు బలం చేకూరుస్తోంది. అనుమతులు కూడా గుర్తించలేని నిద్ర అవస్థలో సంబంధిత అధికారులు కొట్టుమిట్టాడుతుండడం గమనార్హం. ఇదిలా ఉండగా వివిధ రకాల క్వారీల పేరిట భూ ఆక్రమణలు, అక్రమాలు పెరిగిపోతున్నాయి. నిబంధనల ప్రకారం క్రషర్, గ్రానైట్స్, మట్టి తదితర క్వారీలను తవ్వుకునేందుకు అనుమతులు తీసుకుంటున్నారు. ఆపై అనుమతి ఉన్న స్థలంతో పాటు పక్కనే అందుబాటులో ఉన్న భూముల్లోకి అక్రమంగా ప్రవేశిస్తున్నారు. అడిగేవారు లేరని అందిన కాడికి భూ ఆక్రమణలు, అక్రమాలు పెరిగిపోతున్నాయి. నిబంధనల ప్రకారం క్రషర్, గ్రానైట్స్, మట్టి తదితర క్వారీలను తవ్వుకునేందుకు అనుమతులు తీసుకుంటున్నారు. ఆపై అనుమతి ఉన్న స్థలంతో పాటు పక్కనే అందుబాటులో ఉన్న భూముల్లోని అక్రమంగా ప్రవేశిస్తున్నారు. అడిగేవారు లేరని అందిన కాడికి భూగర్భ వనరులను తవ్వుకుని డబ్బులు దండుకుంటున్నారు. అపారమైన ఖనిజ సంపద కలిగిన భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంపై కార్పొరేట్ సంస్థల కన్నుబడడంతో మైనింగ్ గుట్టలు రోజురోజుకు కనుమరువుతున్నాయి. రాజధానికి సమీపంలోనే యాదాద్రి జిల్లా ఉండడంతో పాటు అపారమైన ఖనిజ సంపద ఉంది. ప్రధానంగా పోచంపల్లి, చౌటుప్పల్, భువనగిరి, యాదగిరిగుట్ట, తుర్కపల్లి తదితర మండలాల్లో మైనింగ్ లీజుల మాయా జాలం అలుముకుంది. పేర్లు మార్చి ఒక సంస్థ తరువాత మరో సంస్థ పేరిట తవ్వకాలు జరిగిపోతున్నాయి. అవే లీజులను సంస్థల, వ్యక్తుల పేర్లు మార్చి కేటాయిస్తూ మాయాజాలం అలుముకుంది. పేర్లు మార్చి ఒక సంస్థ తరువాత మరో సంస్థ పేరిట సంస్థపేరిట తవ్వకాలు జరిగిపోతున్నాయి. అవే లీజులను సంస్థల, వ్యక్తుల పేర్లు మార్చి కేటాయిస్తూ మాయాజాలం సృష్టిస్తున్నారు. ప్రభుత్వానికి దక్కాల్సిన కోట్ల రూపాయల విలువైన ఖనిజాలను అక్రమ పద్ధతుల్లో కొల్లగొట్టుకుపోతున్నారు. ఈ క్రమంలో గుట్టలు లూటీ అవుతున్నాయి. ఇప్పటికే లీజులకు సంబంధించి కోట్లది రూపాయల అపరాధ రుసుం కాస్తా అక్రమార్కులు చెల్లించకుండా మైనింగ్ శాఖ వత్తాసుపలుకుతున్నట్టు ఆరోపణలున్నాయి. కాగా మైనింగ్ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు మీన మేషాలు లెక్కిస్తున్నారు. ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాలను సైతం పక్కన పెడతుండడం చూస్తే ప్రత్యక్షంగా ప్రోత్సహిస్తున్నారనే విషయం అర్థమవుతుంది. ఎవరెవరికి ఎంత ముట్టజెప్పాలో తెలిసిన అక్రమార్కులు .. నకిలీ పర్మిట్‌లతో యథేచ్ఛగా దందా సాగిస్తున్నారు. అధికారులు చుట్టపుచూపు పర్యవేక్షణతో సరిపెడుతుండడం వల్ల ప్రభుత్వ ఆదాయానికి కోట్లాది రూపాయల గండి పడుతోంది. గతంలో చాలా వరకు క్వారీల్లో అనుమతులకు మించి తవ్వకాలు జరిపినట్లు నిర్ధారణ కావడంతో వాటిని సీజ్ చేయాలని, అనుమతుల్లేని క్వారీల నిర్వాహకులకు జరిమానా విధించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అయితే ఆ దిశగా ఇప్పటి వరకు అధికారులు చర్యలు చేపట్టకపోవడం గమనార్హం.

--నిబంధనలు హుష్ కాక్

-------------------

నిబంధనలకు నీళ్లు వదిలి యథేచ్ఛగా అక్రమ క్వారీలు నడిపిస్తూ రాత్రి పూట బ్లాస్టింగ్ చేపడుతున్నారు. అక్రమార్కులకు అడ్డాగా అక్రమ క్వారీలు నిర్వహిస్తున్నారు. బొమ్మలరామారం మండలంలో రాత్రి వేళల్లో అక్రమార్కులు అధికారులు కళ్ల కప్పి జెలిటెన్ స్టిక్స్ ఉపయోగించి బాంబు బ్లాస్టింగ్‌లు చేపడుతున్నారు. క్రషర్ నిర్వహణకు మైనింగ్ శాఖకు తమకు కేటాయించిన స్థలంలో క్రషర్, క్వారీ ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ప్రాంతంలో మొక్కలు నాటి కాలుష్యాన్ని నియంత్రించాల్సిన ఉంటుంది. ఈ ప్రాంతంలో కాలుష్యాన్ని కొలిచే యంత్రాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. దుమ్ముధూళి కాకుండా ఎప్పుడు నీటిని వెదజల్లేలా, దుమ్ము గాలిలోకి లేవకుండా క్రషర్ నిర్వహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుంది. ఖనిజాలు, సహజ వనరులను నిబంధనల ప్రకారం లీజుకు అనుమతులు లేకుండా నిర్వహించడమే కాకుండా ప్రకృతి అందించిన వనరులను కొల్లగొడుతూ కోట్ల రూపాయల సంపదను దోచుకుంటున్నారు.

-అక్రమంగా క్రషర్ నిర్వహణ

--------------------

క్వారీ లేకుండా క్రషర్ నిర్వహణ ఎలా సాధ్యం అనేది ఇక్కడ ప్రశ్న, రాక్ లేకుండా క్రషర్ అనుమతి ఎలా ఇచ్చారో మైనింగ్ శాఖకే తెలియాల్సి ఉంది.

-తప్పుడు నివేదికలు

---------------

వ్యవస్థలోని కొంత మంది అధికారులు మాఫియాతో చేతులు కలిపి సొంత ప్రయోజనాలకు ప్రాధాన్యతను ఇస్తున్నారు. వారిచ్చే మామూళ్లకు ఆశపడి ప్రభుత్వ ఆశయానికి గండి కొడుతున్నారు. ఇదే సందర్భంలో నెలవారీ సమీక్షల్లో భాగంగా ఉన్నతాధికారులకు సైతం తప్పుడు నివేదికలు ఇస్తున్నారు. జిల్లా పరిధిలో కొనసాగుతున్న క్వారీలను తరచూ తనిఖీలు చేసినట్లు, అందులో భాగంగా కేసులు నమోదు చేసినట్లు మొక్కుబడిగా చూపిస్తున్నారు. వాస్తవానికి రెండు కేసులు నమోదు చేస్తే.. అంతకు పదింతలు అక్రమ తవ్వకాలకు, రవాణాకు ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ సహకారాన్ని అందిస్తున్నారు. ఫలితంగానే మైనింగ్ తవ్వకాలతో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి పెద్ద ఎత్తున నష్టం వాటిల్లుతోంది. కేవలం క్షేత్రస్థాయిలో అధికారులు ఇస్తున్న తప్పుడు నివేదికల వల్లే ప్రభుత్వం కూడా ఖనిజ సంపద పదిలంగా ఉందన్న అభిప్రాయానికి వస్తుంది. వాస్తవానికి క్షేత్రస్థాయిలో అందుకు భిన్నంగా దోపిడీసాగుతోంది. ఇటువంటి అక్రమాలపై కొరడా ఝలిపించాల్సిన విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ శాఖ సైతం దృష్టి సారించకపోతుండడంతో సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

# అర్ధరాత్రి దారి దోపిడి

– మోటార్ సైకిల్‌పై వెళుతున్న వ్యక్తిని గాయపరిచి రూ.8 వేలు నగదు అపహరణ

– సెల్‌ఫోన్ ధ్వంసం

**నేరేడుచర్ల సెప్టెంబర్ 24 ప్రభాతవార్త** మోటార్ సైకిల్‌పై వెళుతున్న వ్యక్తిని అడ్డగించి తీవ్రంగా గాయపరిచి అతని వద్ద ఉన్న రూ.8 వేల నగదు అపహరించుకుపోయిన సంఘటన నేరేడుచర్ల మండలంపెంచికల్‌దిన్న గ్రామశివారులో సోమవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేరేడుచర్ల పట్టణంలోని మున్సిపల్ రహదారిలో మహాలక్ష్మి పెయింటింగ్ షాపు నడుపుతున్న కల్లూరు గ్రామానికి చెందిన సిరికొండ నవీన్ సోమవారం రాత్రి దుకాణం బంద్ చేసుకొని అతని సొంత గ్రామమైన మండలం లోని కల్లూరు గ్రామానికి వెళుతున్నాడు. మార్గమధ్యలోని పెంచికల్ దిన్న గ్రామ సమీపంలో వెళ్లేసరికి రెండు ద్విచక్ర వాహనాలపై నలుగురు వ్యక్తులు వచ్చి నవీన్ బైక్‌నుఅడ్డగించి కల్లూరు గ్రామానికి రహదారి ఎటు అడుగుతూ జేబులో ఉన్న నగదును



తీసుకుంటుండగా నవీన్ నిరాకరించడంతో అతనిని తీవ్రంగా అతని వద్ద ఉన్నరూ.8 వేల నగదును తీసుకొని కొద్దిదూరం వెళ్లి తిరిగి వచ్చి సెల్ ఫోన్‌ను ధ్వంసం చేశారు. దాడికి పాల్పడింది పాత కక్షలతో స్థానికులై ఉండవచ్చని, నగదు కూడా అపహరించుకొని పోవడంతో పాత కక్షల నగదు కోసమా అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. సంఘటన స్థలాన్ని హుజూర్‌నగర్ సిఐ చర మందరాజు పరిశీలించారు. నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకీడు ఎస్ఐలు రవీందర్, నరేష్, లక్ష్మినర్సయ్యలు పరిసర ప్రాంతాల్లోని సిసి కెమెరాలు పరిశీలిస్తూ నిందితులను పట్టుకోవడానికి గాలింపు చేస్తున్నారు. తీవ్రంగా గాయపడిన నవీన్‌ను ఆస్పత్రికి తరలించి అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవీందర్ నాయక్ తెలిపారు.

# ఎక్సైజ్ దాడులు, 4 కేసులు నమోదు

– 34 లీటర్ల సారా, 4 ద్విచక్ర వాహనాల స్వాధీనం



**హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 24 ప్రభాతవార్త** హుజూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటుసారా తరలిస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 34 లీటర్ల సారా, 4 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకొని 4 కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ జిన్న నాగార్జునరెడ్డి మంగళవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మఠంపల్లి మండలం కొత్త తండాకు చెందిన భూక్య వస్రాం తన ద్విచక్ర వాహనంపై



16 లీటర్ల సారా తరలిస్తుండగా మట్టపల్లి వద్ద పట్టుకొని కేసు నమోదు చేశామన్నారు. అదే తండాకు చెందిన బాణోతు బాల తన ద్విచక్ర వాహనంపై 4 లీటర్ల సారా తరలిస్తుండగా చింత్రియాల వద్ద పట్టుకొని కేసు నమోదు చేశామని తెలిపారు. అలాగే చింతలపాలెం మండలం పీక్లానాయక్ తండాకు చెందిన బాణోతు సక్రు తన ద్విచక్ర వాహనంపై 4 లీటర్ల సారా తరలిస్తుండగా తమ్మారం వద్ద పట్టుకొని కేసు నమోదు చేశామని తెలిపారు. మరొక కేసులో మఠంపల్లి మండలం రఘునాథపాలెంకు చెందిన హసన్‌మీరా తన ద్విచక్ర వాహనంపై 10 లీటర్ల నాటుసారా తరలిస్తుండగా తమ సిబ్బంది మట్టపల్లి వద్ద పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. నిందితులను అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ లు జగన్‌మోహన్‌రెడ్డి, దివ్య, నాగరాజు, రవికుమార్, రుక్మారెడ్డి, ధనుంజయ్, అంబేద్కర్, బాలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారని

# నేరాలు-దారుణాలు

## హోంగార్డ్ మృతి

హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 24:



హాలియా పోలీస్ స్టేషన్‌లో హోంగార్డ్‌గా పని చేస్తున్న వసంత్‌కుమార్ అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ మంగళవారం నల్లగొండ అస్పత్రిలో మృతి చెందారు. వసంత్‌కుమార్ స్వగ్రామం గుర్రంపోడు మండలం కోప్పోలు కాగా హాలియా అంగడిబజార్‌లో నివాసం ఉంటున్నాడు. వీరికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. హాలియా పోలీస్ స్టేషన్లఓ గత 6 నెలలుగా విధులను నిర్వహిస్తున్నాడు. వసంత్‌కుమార్ మృతి పట్ల హాలియా సీఐ జనార్ధన్‌గౌడ్, ఎస్.ఐ. సతీష్‌రెడ్డిలు కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు.

## విద్యుత్ ఘాతంతో రైతు మృతి

మఠంపల్లి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి విద్యుత్ ఘాతంతో రైతు మృతి చెందిన సంఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన త్రిపురం సతీష్‌రెడ్డి (36) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. మంగళవారం ఉదయంతను కౌలుకు చేస్తున్న పొలం వద్దకు వెళ్లి మోటార్‌ను ఆన్ చేసే క్రమంలో విద్యుత్ వైరు తగిలి విద్యుత్ షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు. పేద కుటుంబానికి చెందిన వ్యక్తి కావడంతో ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని పలువురు గ్రామస్తులు కోరారు.

# ట్రిపుల్ ఆర్ భూ సేకరణ అలైన్‌మెంట్ మార్చాలి

చౌటుప్పల్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



ఔటర్ రింగ్ రోడ్డు నుంచి ట్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణం 40 కి.మీల పైబడి నిర్మించేలా అలైన్‌మెంట్ మార్చాలని కోరుతూ రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు, మెదక్ ఎంపీ రఘునందన్‌రావులకు ట్రిపుల్ ఆర్ మున్సిపాలిటీ, రూరల్ మండలాలకు చెందిన భూ నిర్వాసితులు మంగళవారం వేర్వేరుగా కలిసి విన్నవించారు. రాష్ట్రంలోని అన్ని ప్రధాన రహదారులు ఓఆర్ఆర్ నుంచి ట్రిపుల్ ఆర్ వరకు 40 కి.మీల పైబడి భూ సేకరణ చేపడితే చౌటుప్పల్ జంక్షన్ మాత్రం కేవలం 28 కి.మీల పైబడి తీసుకోండంతో విలువైన భూములు కోల్పోవాల్సి వస్తుందని వాపోయారు. అన్ని రహదారుల్లో తీసుకున్నట్లుగా 40 కి.మీల పైబడి తీసుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, నిర్వాసితులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, జాల వెంకటేశం, జాల జంగయ్య, జాల శ్రీశైలం, చింతల తిరుమల్‌రెడ్డి, చింతల ప్రభాకర్‌రెడ్డి, ఆలె నాగరాజు, రాములు తదితరులున్నారు.

# తడి, పొడి చెత్తలను ఆటోలకు అందించాలి

చౌటుప్పల్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

ఇంటి నుంచి వెలువడే తడి, పొడి చెత్తలను చెత్త సేకరించే ఆటోలకు వేయాలని స్థానిక 14వ వార్డులోని గణేష్‌నగర్ కాలనీ వాసులకు మంగళవారం అవగాహన కల్పించారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, కమిషనర్ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిల ఆదేశాల మేరకు చెత్త సేకరణ ఆటోలకు అందించాలని




కోరుతూ కాలనీ వాసులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. నూనె మిల్లు వద్ద పరిసరాలను శుభ్రం చేయించారు. అదే విధంగా మల్లికార్జున స్కూల్ నందు విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించి విద్యార్థినీ, విద్యార్థులతో ఎస్‌హెచ్ఎస్ ఆకృతిలో మానవహారం ఏర్పడి పిల్లలతో స్వచ్ఛత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సందగళ్ల విజయ సతీష్, వార్డు ఆఫీసర్ బి.ధనమ్మ, ఎ.సునిత, రేణుకుమార్, బిల్ కలెక్టర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కత్తిపోట్ల దాడిలో ఇరు వర్గాలకు చెందిన 8 మంది అరెస్టు

చౌటుప్పల్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీలో సోమవారం రాత్రి కత్తిపోట్ల సంఘటనకు సంబందించిన ఇరు వర్గాలపై రెండు కేసులు నమోదు చేసినట్లు చౌటుప్పల్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మధకుమార్ తెలిపారు. తిరుమల వెంచర్‌లో గుంపుగా జరిగిన దాడి ఘటనలో ఐదుగురు గాయాలకు గురి కాగా వారిని చికిత్స నిమిత్తం హైద్రాబాద్ ఆస్పత్రికి తరలించారు. మంగళవారం ఇరు వర్గాలకు చెందిన 8 మందిని అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఎంతటి వారినైనా కఠిన చర్యలు తీసుకుని శిక్షిస్తామన్నారు.

# నారాయణపురంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్

**సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త** సంస్థాన్ నారాయణపురం జూనియర్ కళాశాలలో మంగళవారం జాతీయ సేవా పథకం విద్యార్థుల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ నిర్వహించారు. విద్యార్థులకు చదువుతో పాటు దేశ పున నిర్మాణంలోనూ జాతీయ సమైఖ్యత కాపాడటంలోనూ భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో వేడుకలను నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపల్ మాధశ్వరీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు మాధవి, వి.ముత్యాలు, అధ్యాపకులు, గ్రంధ పాలకులు మంగ్య నాయక్ తదితరులున్నారు.



# సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి





**కోదాడ ప్రభాతవార్త:**

డ్రగ్స్, సైబర్ నేరాల పట్ల యువతి యువకులు అప్రమత్తంగా ఉండాలని పట్టణ సీఐ రాము పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల ప్రకారం మంగళవారం స్థానిక కిట్స్ మమిళా ఇంజనీరింగ్ కళాశాలలో డ్రగ్స్ సైబర్ నేరాలు షీ టీమ్స్‌లపై పోలీసు శాఖ ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో కళాశాలలో, వసతి గృహాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దన్నారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డు వివరాలు, ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దని, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దని, మెసేజ్‌లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. వ్యక్తిగత ఫోటోలను డీపీలుగా పెట్టుకోవద్దని చెప్పారు. గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. షీ టీమ్స్ మహిళ ఎస్సై నీలిమ మాట్లాడుతూ.. మహిళల రక్షణపై పటిష్టంగా పనిచేస్తున్నామని, ఆకతాయిలా ఆటలు సాగవని, మహిళలను ఆడపిల్లలను గౌరవించాలని తెలిపారు. అదేవిధంగా ఆత్మ రక్షణ కొరకు మెలుకువలు నేర్చు కోవాలన్నారు. వమిళలు ఏదేని ఇబ్బందులు ఎదుర్కొంటే షీ టీం నెంబర్ 8712686056కు సమాచార తెలియజేయవచ్చు అన్నారు. టీ సేఫ్ యాప్ గురించి విద్యార్థినీలకు వివరించారు. కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ మాట్లాడుతూ.. విద్యార్థినీలు, మొబైల్ ఫోన్స్‌ను విజ్ఞానానికి ఉపయోగించుకోవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, పేస్ బుక్, ఇంస్టాగ్రామ్, వాట్సాప్‌లతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనంతరం పోలీసు కళబృందం వారు సాంస్కృతిక, పాటలతో విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, ప్రిన్సిపాల్ గాంధీ, కోదాడ షీ టీం ఏఎస్ఐ కృష్ణమూర్తి, సిబ్బంది గోవిందు, యల్లారెడ్డి, యాకూబ్, సాయి జ్యోతి, చైతన్య, హేమలత, మౌనిక, శృతి, యల్లయ్య, గోపయ్య, గురులింగం, కృష్ణ చారి, నాగార్జున, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కాని రైతులకు న్యాయం చేస్తాం

**కోదాడ ప్రభాతవార్త:**



మండల పరిధిలోని ఎర్రవరం సహకార సంఘ సభ్యులకు సంబంధించి 66 మందికి రుణమాఫీ కాని రైతులందరికీ న్యాయం చేస్తామని సంఘ అధ్యక్షుడు నల్లజాల శ్రీనివాసరావు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రుణమాఫీ కార్యక్రమంలో సంఘంలోని ఉద్యోగులు చేసిన పొరపాట్లతో 66 మంది సభ్యులకు రుణంమాఫీ అందలేదన్నారు. దీనికి సంబంధించి సంఘ అధికారి ఆదేశాలతో విధుల నుండి తొలగించినట్లు తెలిపారు. మంగళవారం సంఘ సభ్యులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి తాత్కాలిక కార్యదర్శిగా మౌలానాను నియమించినట్లు ఆయన తెలిపారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల దృష్టికి సంబంధిత విషయాన్ని తీసుకువెళ్లి రుణమాఫీ కాని రైతులకు రుణమాఫీ అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు. సహకార సంఘం అధ్యక్షునికి, తాత్కాలిక సెక్రటరీకి కలిపి జాయింట్ చెక్ పవర్ ఇస్తూ కార్యవర్గము తీర్మానం చేయడం జరిగింది. అదేవిధంగా సహకార సంఘంలో నూతన కంప్యూటర్‌గా నీరజ్ కుమార్‌ను తాత్కాలికంగా నియమిస్తూ సంఘ సభ్యులు తీర్మానం చేశారు. ఈ సమావేశంలో సహకార సంఘం వైస్ చైర్మన్ కొప్పుల సుభాష్ రెడ్డి, డైరెక్టర్లు వల్లెపు సుదర్శన్, మండాది శ్రీను పాల్గొన్నారు.

## తుఫాన్‌లో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

**మునగాల ప్రభాతవార్త:**



ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన తుఫాన్‌లో నష్టపోయిన రైతాంగాన్ని పేదల్ని వెంటనే ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మునగాల మండల కేంద్రంలో సుందు రయ్య భవనంలో జరిగిన మునగాల గ్రామ సీపీఎం శాఖ మహాసభలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ.. తుఫాన్‌లో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం యంత్రాంగం పూర్తిగా విఫలమైందని అన్నారు. వేలాది ఎకరాలు పంట నీట మునిగి, గ్రామాల్లో పేదలకు ఇల్లు కూలి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే నష్టపోయిన రైతాంగానికి నష్టపరిమారం ఎకారకు రూ.25వేల చొప్పున చేయించాలని డిమాండ్ చేశారు. శాఖ మహాసభలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దేవర వెంకటరెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి చంద్రయ్య, జిల్లా కమిటీ సభ్యులు, జిల్లేపల్లి నరసింహారావు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బచ్చులకూరి స్వరాజ్యం, మహిళా సంఘం నాయకురాలు ఉప్పల పిచ్చమ్మ, గడ్డం ఎంకన్న, కిన్నెర వెంకన్న, గడ్డం వినోద్, దేవారం శ్రీనివాసరెడ్డి, రణబోతు శ్రీనివాస్ రెడ్డి, లంజపల్లి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలి

**కోదాడ ప్రభాతవార్త:**



పట్టణంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో గల ప్రాథమిక పాఠశాలలో టాయిలెట్స్ లేక పిల్లలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, వాటికి సరైన వసతులు లేక 150 మంది విద్యార్థినీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బిల్డింగ్‌పైన స్టేర్ కేసు లేక కురిసిన వర్షం నీళ్లు మెట్ల పైనుంచి కిందికి వస్తున్నాయని, అవి పాకురు పటిన పిల్లలు మెట్టు ఎక్కేటప్పుడు జారిపడి తలలకు దెబ్బలు తలుగుతూన్నయని మంగళవారం ప్రధానోపాధ్యాయురాలు పి.వరమ్మ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి మెమోరాండం అందజేసారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే పంచాయతీ ఏఈ రాముని ఎస్టిమేట్ వేసి ఫైల్ ఇస్తే నిధులు కేటాయించి వెంటనే పనులు పూర్తి చేపిస్తానని హామీ ఇచ్చినట్లు ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పారా సీతయ్య, వార్డు కౌన్సిలర్ గుండెల సూర్య నారాయణ, తోట శ్రీనివాస్, సన్నీరు మురళి, సైదా నాయక్, పాలూరి సత్యనారాయణ, ఎడవెల్లి బాల్ రెడ్డి, వెంకట్రావు, మోతే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు సేవా దృక్పధాన్ని పెంపొందించుకోవాలి

**నడిగూడెం,సెప్టెంబర్24, ప్రభాతవార్త :**




స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) డే దినోత్సవాన్ని ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ విజయ్‌నాయక్ మాట్లాతూ.విద్యార్థులు సేవా దృక్పధాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి దాయకంగా నిలవాలన్నారు. ఎన్ఎస్ఎస్ సేవలు గ్రామాల్లో విస్తరించాలని అన్నారు. చేపట్టిన సేవలను అందరి ప్రశంతలను అందుకోవాలన్నారు. 16 సంవత్సరాలుగా ఎన్ఎన్ ప్రోగ్రాం అధికారిగా పనిచేస్తున్న కర్నాటి శ్రీధర్‌ను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదపు అంచున ప్రయాణం

**నడిగూడెం,సెప్టెంబర్24, ప్రభాతవార్త :**



భారీ వర్షాలకు వరదలకు చాకిరాల బ్రిడ్జి వద్ద ప్రధాన రహదారి కోతకు గురై రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ప్రమాదపు అంచున ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. మూల తిరుగుడు ఉండడం, అక్కడే రోడ్డు కోతకు గురి కావడం మరింత ప్రమాదంగా మారింది. దీంతో ప్రయాణికులు ఆంధోళన చెందుతున్నారు. రోడ్డు దెబ్బతిని 20 రోజులు గడిచినా అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమని అంటున్నారు. రోజు రోజుకు రోడ్డు కృంగుతుంది. భారీ వాహనాలు ప్రయాణించాలంటే భయాందోళన చెందుతున్నారు. మూల తిరుడు ఏ మాత్రం అప్రమత్తంగా లేకపోయినా పక్కనున్న పొలాల్లో పడిపోవడం ఖాయం, పెనుప్రమాదాలు జరగకడ ముందే అధికారులు మేల్కొవాలని ప్రజు అంటున్నారు. రోడ్డు మరింత కోతకు గురి కాకకముందే మరమ్మత్తులు జరిపించాలని ప్రజలు కోరుతున్నారు.

## అధికారులకు పట్టని పారిశుధ్యం

**నడిగూడెం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:**


నడిగూడెం మండలంలో వల్లాపురం, రామాపురం, చాకిరాల శ్రీరంగాపురం గ్రామాల్లో పారిశుధ్యం పేరుకుపోయి ప్రజలు అనేక అవస్థలు పడుతున్న, సంబంధిత అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారి విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. బజర్లా వెంట చికెన్ వేస్టేజీ, చెత్త వేయడం వల్ల, కుక్కలు సౌర్య విహారం చేస్తూ, అటుగా వెళుతున్న పిల్లలను వృద్ధులను గాయపరుస్తున్నాయని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామాల్లో పారిశుద్ధంను తొలగించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



# డెకాయిటీ కేసులో ఐదుగురు దొంగల అరెస్టు







- సమాచారం ఇచ్చిన ఆటో డ్రైవర్‌ను సన్మానించిన ఎస్పీ
- నింధితుల నుంచి బంగారం, వెండి స్వాధీనం
- సైంటిఫిక్ ఆధారాలతో కేసు చేదించిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

**సూర్యాపేట, సెప్టెంబర్ 24 - ప్రభాతవార్త:** జిల్లాలో పలు దొంగతనాలకు సంబంధించి కేసుల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ విలేఖరులకు వెల్లడించారు. ఇలాంటి కేసులు గత కొన్ని సంవత్సరాలుగా నమోదు కావడం లేదని, ఈ కేసునకు సంబంధించిన సైంటిఫిక్ ఆధారాలతో ముందుకెల్లి వేగంగా నింధితులను గుర్తించి కేసు చేదించడం జరిగిందని, బాగా పనిచేసిన సిబ్బంది అందరికీ ఎస్పీ ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. ఈ కేసు చేదనలో కోదాడ సబ్ డివిజన్ పోలీసులతో ఏడు బృందాలు ఏర్పాటు చేఉయడం జరిగిందని ఎస్పీ అన్నారు. మేళ్లచెరువు శివారు వెల్లటూరు కాలనీ గ్రామంలో 19వ తేదీన తెల్లవారు జామున 3 గంటల సమయంలో ఐదుగురు దొంగలు తమ్మిశెట్టి వెంకయ్య అనే బ్రిక్స్ వ్యాపారి ఇంట్లో తలుపు ఇనుప ప్లేట్ కట్ చేసి బలంగా పగలగొట్టి అక్రమంగా ప్రవేశించి వారి వద్ద ఉన్న ఆయుధాలతో వెంకయ్యను, అతని ఇదనదరు కుమార్తెలను బెదిరించి వారి ఒంటిపై ఉన్న 6.5 తులాల బంగారు ఆభరణాలు, 30 తులాల వెండి ఆభరణాలు, రూ.50 వేలు నగదు దోచుకెళ్లారు. దీనిపై ఇంటి యజమాని తమ్మిశెట్టి వెంకయ్య ఫిర్యాదు మేరకు మేళ్లచెరువు పోలీస్ స్టేషన్‌లో భారతీయ న్యాయ సంహిత చట్టం ప్రకారం డెకాయిటీ దొంగతనం కేసు నమోదు చేసి విచారణ చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీ, కోదాడ డీఎస్పీ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. దొంగల కోసం అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, కోదాడ డీఎస్పీ శ్రీదర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏడు పోలీసు బృందాలు ఏర్పాటు చేయడం జరిగింది. కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి తన సిబ్బందితో అనంతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో, ఖమ్మం వెళ్లే జాతీయ రహదారి 365పై శాంతినగర్ వద్ద మంగళవారం ఉదయం వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానంగా ఇన్నోవా కారును గుర్తించి తనిఖీ చేసి కారులో కూర్చున్న ఐదుగురు వ్యక్తులను గుర్తించారు. వీరు ఏపీలోని ఎన్‌టీఆర్ జిల్లాకు చెందిన ఏ1 వేమివరపు నాగరాజు, ఏ3 వేమవరపు పుల్లారావు, ఏ4 బిక్షాలు, నల్గొండ జిల్లాకు చెందిన ఏ2 రమావత్ మాత్రు, నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన ఏ5 చికనకల ఆంజనేయులను అదుపులోకి తీసుఏకొని విచారించడం జరిగింది. విచారణలో భాగంగా వీరు మేళ్లచెరువు శివారు వెల్లటూరు గ్రామంలో బ్రిక్స్ వ్యాపారి ఇంట్లో కత్తులతో బెదిరించి చోరీకి పాల్పడినట్లు గుర్తించడం జరిగింది. వీరి నుంచి రూ.1,62,250 విలువైన 6.5 తులాల బంగారు ఆభరణాలు, రూ.12 వేలు విలువ చేసే 30 తులాల వెండి, రూ.38,250 డబ్బు, నేరానికి ఉపయోగించిన రూ.3.50 లక్షల విలువ చేసే ఇన్నోవా కారు, రూ.75 వేలు విలువ చేసే 5 మొబైల్స్, చోరీకి ఉపయోగించిన 5 కత్తులు, 2 జతల చేతి గ్లౌజులు, మాస్కులు సీజ్ చేయడం జరిగిందని ఎస్పీ చెప్పారు.

ఏ1 నాగరాజుకు మల్లారెడ్డిగూడెంలో బంధువులు ఉన్నారు. నాగరాజు గతంలో మల్లారెడ్డి గూడెంలో బంధువుల పెళ్లికి వచ్చి వెళ్లేటపునపడు మార్గ మధ్యలో మేళ్లచెరువులో కోళ్లు అమ్ముతున్న ఏ6 వేముల వెంకటేశ్వర్లు (మిర్చి విత్తనాల వ్యాపారి) వద్ద కోళ్లుకొనే సమయంలో పరిచయం ఏర్పడి ఇద్దరు స్నేహితులయ్యారు. ఏ1 నాగరాజు డ్రైవర్ కావడం వల్ల వ్యాపారం గురించి వెంకటేశ్వర్లుతో మాట్లాడేవాడు. నాగరాజుకు డబ్బు అవసరం ఉన్నందున విషయాన్ని ఏ6 వెంకటేశ్వర్లుకు తెలిపి ఏదైనా దొంగతనానికి పాల్పడాలని నిశ్చయించుకొని సహాయం చేయాలని వెంకటేశ్వర్లుని అడుగగా మేళ్లచెరువు శివారు వెల్లటూరు గ్రామంలో ఉన్న బ్రిక్స్ వ్యాపారి తమ్మిశెట్టి వెంకయ్య ఇంట్లో చోరీ చేస్తే రూ.30 లక్షల వరకు డబ్బు దొరుకుతుందని తెలిపాడు. పతకం ప్రకారం ఏ6 వెంకటేశ్వర్లు చెప్పిన విధంగా నింధితులు ఐదుగురు ఏ2 రమావత్ మాత్రు తన స్నేహితుని వద్ద తెచ్చిన ఇన్నోవా కారులో వచ్చి బ్రిక్స్ వ్యాపారి తమ్మిశెట్టి వెంకయ్య ఇంటి తలుపుకు ఉన్న ఇనుప రేకు తొలగించి బలంగా పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి ఇంట్లో నిద్రిస్తున్న వెంయ్యను, అతని కుమార్తెలను కత్తులతో బెదిరించారు. 6.5 తులాల బంగారం, 30 తులాల వెండి, 50 వేల నగదు దొంగిలించారు. ఇంట్లో వారు ఎవరికి సమాచారం ఇవ్వకుండా ముందుగా ఇంట్లో వారి నాలుగు సెల్ఫోన్లను తీసుకొని చోరీ పూర్తి అయినాకా ఇంటి బయట పడేసి వెళ్లిపోయారు. దొంగతనం చేసి వెళ్లేటప్పుడు ఇంటి బయట నుంచి డోర్‌కు బేడం పెట్టి వెళ్లిపోయారు. ఇంట్లో వారు వెంకయ్య, కూతురు ఇంట్లో ఉన్న మరో ఫోన్‌తో పక్కింటి వారికి సమాచారం ఇవ్వగా వారు 100కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. కేసులో ఉపయోగించిన ఇన్నోవా కారు ఢిల్లీ రిజిస్ట్రేషన్‌తో కూడినది. ఇది టోల్ ప్లాజా వదనద కూడా గుర్తించడం జరిగిందని ఎస్పీ తెలిపారు.

ఈ కేసులో కీలక సమాచారం ఇచ్చిన సాధారణ పౌరుడు ఆటో డ్రైవర్ ఇచ్చిన సమాచారం ఈ కేసు చేదనలో చాలా ఉపయోగ పడిందని అన్నారు. నేరాలకు సంబంధించి పౌరుల బాధ్యతగా సమాచారం ఇవ్వాలి. నేరాల నియంత్రణలో, శాంతి భద్రతల రక్షణలో ప్రజల భాగస్వామ్యం చాలా ముఖ్యమైందని ఎస్పీ అన్నారు. ఏపీలోని ఎన్‌టీఆర్ జిల్లాకు చెందిన వేమవరపు నాగరాజు, పుల్లారావు, బిక్షాలు బంధువులు. రమావత్ మత్రు, చిక్కల ఆంజనేయులు స్నేహితులు. నాగరాజు మేళ్లచెరువకు చెందిన ఏ6 స్నేహితులు. ఈ కేసులో బాగా పనిచేసిన అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, సీఐ రజిత రెడ్డి, మేళ్లచెరువు ఎస్సై పరమేష్, అనంతగిరి ఎస్సై నవీన్, కోదాడ రూరల్ ఎస్సై అనీల్‌రెడ్డి, చింతలపాలెం ఎస్సై సైదిరెడ్డి, సీసీఎస్ సిబ్బందిని, ఐటీ సెల్ సిబ్బందిని, సబ్ డివిజన్ టెక్నికల్ టీం సిబ్బందిని ఎస్పీ అభినందించి రివార్డులు అందించారు. ఈ సమావేశంలో ఎస్పీతో పాటు ఏఎస్పీ నాగేశ్వరరావు, కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, కోదాడ రూరల్ సీఐ రజితరెడినడ, ఎస్సైలు పాల్గొన్నారు.

# రహిత మంచినీటినీ అందించాలి

: స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్



**చౌటుప్పల్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త** గ్రామాల్లో ప్రజలకు రక్షిత మంచినీటిని అందించాలన్న లక్ష్యంతో ప్రతి మంచినీటి సహాయకులు పనిచేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంచినీటి సహాకులకు మంచినీటిని అందించే కార్యక్రమంలో తీసుకోవాల్సిన అంశాలపై నాలుగు రోజుల పాటు నిర్వహించే శిక్షణా కార్యక్రమాలను ఆయన మంగళవారం ప్రారంభించి ప్రసంగించారు. మొదటి రోజు చేతి పంపుల రిపేరు, రెండో రోజు ప్లబింగ్, మూడో రోజు మోటార్ రిపేరింగ్, నాలుగో రోజు నీటి నాణ్యతను పరిక్షించడంపై ఉదయం నుంచి సాయంత్రం వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ కార్యనిర్వాహణ ఇంజనీర్ కరుణాకర్, కార్యనిర్వాహక ఇంజనీర్(గ్రిడ్) లక్ష్మీనారాయణ, ఉప కార్యనిర్వాహణ ఇంజనీర్ పి.దీన్‌దయాల్‌రావు, డిఎల్‌పిఓ ప్రతాప్ నాయక్, సహాయ కార్యనిర్వహక అధికారి వి.విశాల్‌రెడ్డిలు పాల్గొన్నారు. మొదటి రోజు రామనర్సయ్య, సిహెచ్.మల్లయ్యలచేత చేతి పంపుల రిపేరుపై అవగాహన కల్పించారు.

# ఇంటర్ నేషనల్ బెస్ట్ ఫర్వామెన్స్ అవార్డ్ అందుకున్న అశోక్‌రెడ్డి



**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 24:** అనుముల మండలం పులిమామిడి గ్రామానికి చెందిన కొల్లు అశోక్‌రెడ్డి ఇమ్ప్యాక్ట్ ఇంటర్ నేషనల్ నుండి బెస్ట్ ఫెరాన్సమెన్స్ అవార్డ్‌ను అందుకున్నాడు. కొల్లు అశోక్‌రెడ్డి మాస్టర్ మోటీవేటర్, ఇమ్ప్యాక్ట్ పౌండర్ గంపా నాగేశ్వర్‌రావు పౌండేషన్‌లో నిర్వహించిన ట్రెయిన్ ది ట్రైనర్ వర్క్ షాప్‌లో అన్‌లైన్‌లో 30 రోజులు, అప్‌లైన్‌లో రెండు రోజులు కోర్సు పూర్తి చేసుకొని సర్టిపి కెట్‌తో పాటు అవార్డ్‌ను కూడా పొందారు. అశోక్‌రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్‌లో మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు ఉచితంగా వ్యక్తిత్వ వికాస తరగతులను బోదిస్తానని తెలిపారు. ఈఅవార్డుకు సహాకరించిన ఇంపాక్ట్ స్ఫూర్తి పౌండర్ శ్యామ్ రాథోడ్, హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్ ప్రసాద్, హైమావతి, గంపా నాగేశ్వర్‌రావులకు, ఇతర మెంటర్స్‌లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులు సేవా దృక్పథం అలవరుచుకోవాలి

**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 24:** సమాజంలో విద్యార్తులు సేవా దృక్పథం అలవరుచుకోవాలని హాలియా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గన్ శ్యామ్ అన్నారు. బుధవారం జాతీయ సేవ పథకం అవిర్భావ దినోత్సవాన్ని కళాశాలలో నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవాలో భాగంగా విద్యార్థులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సమాజంలో జరుగుతున్న మూఢ నమ్మకాలపై, మైనర్ వివాహాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి పరిసరాలను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రొగ్రాం అధికారులు సీహెచ్ రాజు, యు. కాంతయ్య, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

..బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

...బిజెపి సభ్యత్వానికి అనూహ్య స్పందన

...శివర్ల రమేష్

**చింతపల్లి,24సెప్టెంబర్,ప్రభాతవార్త:** బిజెపి కార్యకర్తలు నాయకులు ప్రతి బూతులో గడప గడపకు బిజెపిని తీసుకెళ్లి రాబోవు స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ అన్నారు.విశేష్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చింతపల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళ వారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేనమోని రాములు సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల కోఆర్డినేటర్ గోపిడి అనిల్‌రెడ్డి మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్రమోది సంకల్పించిన వికసిత్ భారత్ కల సాకారం కావాలంటే బిజెపి పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు.భారతీయ జనతాపార్టీలో చేరడం అంటే దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం లాంటిదేనని , దేశంలో సుపరిపాలన అందిస్తున్న బిజెపిలో చేరడం కోసం సభ్యత్వాన్ని తీసుకోవాలని కోరారు. బిజెపి సభ్యత్వ నమోదు కోసం అనూహ్య స్పందన వస్తుందని అన్నారు. చింతపల్లి మండలంలోని గడప గడపకు బిజెపిని తీసుకెళ్లి రాబోయే స్థానిక ఎన్నికల్లో మండలంలో అత్యధిక సర్పంచులు,సభ్యలు, ఎంపిటిసి, జడ్పీటిసిలను గెలిపించుకోవడంకోసం ఇప్పటి నుండే గ్రామాలలో అత్యధిక సభ్యత్వాలు చేసి గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు చేసుకోవాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి వేన్నం శేఖర్; మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మహ్మద్ జాంగిర్, మండల ఉపాధ్యక్షులు కుందేళ్ల శ్రీశైలం, గజ్జ అభినవ్, బూత అధ్యక్షులు జక్కుల రమేష్, నేతల ఆంజనేయులు, మొగిలమోని రవి,పాలకూర రాజు, విక్రమ్‌సింగ్, గడ్డి మహేందర్, బొల్లం చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.



# బిసిలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం

..దీపాదాస్ మున్షీ

......దీపాదాస్‌కు వినతి పత్రం అందించిన

బిసి ఇంటలెక్చువల్ ఫోరం నేతలు

**మర్రిగూడ,24సెప్టెంబర్,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ బిసిలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేవిదంగా పార్టీ అధిష్టానం చర్యలు తీసుకొంటుందని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ దీపాదాస్ మున్షీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో బిసిలకు ఇచ్చిన హామీల అమలుకై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆదేశించాలని దీపాదాస్ మున్షీకి బిసి ఇంట లెక్చువల్ ఫోరం ప్రతినిధులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, సోషల్ జస్టిస్ పార్టీ నేతలు మంగళవారం హైద్రాబాద్ బంజారాహిల్స్‌లోని ఆమె నివాసంలో కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఫోరం అధ్యక్షులు, రిటైర్డ్ ఐఏఎస్ టి.చిరంజీవులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో కుల గణన అంశంపై మాట్లాడుతున్న నేపథ్యంలో తక్షణమే తెలంగాణ రాష్ట్రంలో ఆ ప్రక్రియ చేపట్టాలని దీపాదాస్‌ను కోరారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ వల్ల రాష్ట్రంలో బిసి ఎస్సీ,ఎస్టీలకు అన్యాయం జరుగుతుందని వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని ఈ సందర్భంగా ఆమె ప్రతినిధులకు తెలిపారు. స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కలిపిస్తున్నట్లు తెలిపారు.ఆమెను కలిసినవారిలో ఫోరం ప్రతినిధులు ప్రొ.ఇనుకొండ తిరుమలి, సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు, టిఎస్ ఇన్చార్జ్ కెవి గౌడ్,ఆలిండియా ఓబిసి స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్‌కుమార్ గౌడ్,బిక్కి ప్రధాన కార్యదర్శి దాసరి కిరణ్,సంచార జాతలు సంఘం అధ్యక్షుడు ఒందెద్దు నరేందర్, బిసి సమాజ్ అధ్యక్షుడు సంగెం సూర్యారావు, బిసి జెఏసి అధ్యక్షుడు అవ్వారు వేణు, బత్తిని కీర్తిలత గౌడ్,గౌలికర్ నర్సింగ్,మురళి, తదితరులు ఉన్నారు.






## ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కొరటికల్ గ్రామస్తులు

*మునుగోడు ,24సెప్టెంబర్,ప్రభాతవార్త:*



తమ గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని ఆయన నివాసంలో కొరటికల్ గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.గ్రామంలో చెక్‌డ్యాం,బిటి రోడ్డు,తదితర అభివృద్ధి పనులకు 4కోట్లకు పైగా నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ , గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి అధిక నిధులు మంజూరు చేయాలని కోరారు. నూతనంగా నిర్మిస్తున్న సబ్ స్టేషన్‌కు అదనపు నిధులు కావాలని కోరారు.విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఇప్పటికే కోట్ల రూపాయలనిధులను నియోజకవర్గానికి తీసుకొచ్చానని గ్రామస్తులకు ఎమ్మెల్యే వివరించారు. అభివృద్ధి పనులకు వెంటనే నిధులు మంజూరు చేయిస్తానని గ్రామస్తులకు ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో వారు హర్షం వ్యక్తం చేశారు.

# బిజెపి సభ్యత్వ నమోదు విజయవంతం చేయండి



...వీరేందర్ గౌడ్

*మర్రిగూడ,24సెప్టెంబర్,ప్రభాతవార్త:*

బిజెపి సభ్యత్వ నమోదును మర్రిగూడ మండలంలో విజయవంతం చేయాలని సభ్యత్వ నమోదు జిల్లా ఇన్చార్జ వీరేందర్ గౌడ్ అన్నారు. మండల అధ్యక్షుడు పాత్లావత్ రాజేందర్ ఆధ్వర్యంలో మంగళవారం బిజెపి మండల కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి నరేందర్‌గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి 6 సంవత్సరాలకు ఒకసారి బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందని ,నల్లగొండ జిల్లా భారతీయ జనతా పార్టీ బలంగా ఉందని తెలిపారు.ప్రతి గ్రామంలో బూతు సభ్యత్వ నమోదు 200పైగా చేయాలని కార్యకర్తలు, నాయకులను కోరారు. అనంతరం మండల కేంద్రంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సభ్యత్వ నమోదుపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ బిజెపిలో భాగస్వాములు కావాలని కోరుతూ స్థానిక 240,243 బూతుల్లో సభ్యత్వ నమోదు విజయవంతంగా పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి యాస అమరేందర్‌రెడ్డి,ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులు ,మర్రిగూడ మండల సభ్యత్వ ఇంచార్జ్ సోమ నరసింహ గుప్తా,కాసాల జనార్ధన్‌రెడ్డి ,మునుగోడు నియోజకవర్గం అసెంబ్లీ కో కన్వీనర్ ,ప్రధాన కార్యదర్శులు బోయపల్లి రాజు గౌడ్, యాస అశోక్‌రెడ్డి ఉపాధ్యక్షులు చాపల వెంకటేష్,వేనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు గ్యార యాదగిరి, మండల కార్యదర్శి గ్యార రామలింగం ,గిరిజన మోర్చా అధ్యక్షులు అంబోతు భాస్కర్ నాయక్, కిసాన్ మోర్చా అధ్యక్షులు అంబాల రమేష్ గౌడ్, యువ మోర్చా అయిలి పెద్దల గౌడ్,దళిత మోర్చా అధ్యక్షులు చెల్లం శంకర్,బూత్ అధ్యక్షులు పిట్టల చంద్రమౌళి, మిద్దె సురేష్,పంగ యాదయ్య, గణేష్, కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పోషణ్ మాసం

*మర్రిగూడ,24సెప్టెంబర్,ప్రభాతవార్త:*



కుదాభక్షపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం పోషణ మాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కిశోర బాలికలకు పోషకాహారంపై,రక్త హీనతవల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం వైద్య సిబ్బంది సహకారంతో కిశోర బాలికలకు రక్త పరీక్షలు నిర్వహించి, బలహీనంగా ఉన్న వారికి ఐరన్ మాత్రలు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజన్‌లో లభించే పండ్లు,ఆకు కూరలతోపాటు బెల్లం,నువ్వులు, చిరు ధాన్యాలు, పాలు, గుడ్లు తదితర పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ప్రతి రోజు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు శ్రీలత, యశోద, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రామతులసి,ఉపాధ్యాయులు,వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు విగ్నేశ్వరి, విజయలక్ష్మి,సుగుణ ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ఆరోగ్యం పట్ల శ్రద్ధవహించాలి

..అంగన్వాడీ సూపర్వైజర్ ఎం.సుజాత

*చండూర్,24సెప్టెంబర్,ప్రభాతవార్త:*



కిశోర బాలికలు మంచి పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండి విద్యలో రాణించాలని అంగన్వాడీ సూపర్వైజర్ ఎం.సుజాత అన్నారు. మంగళవారం పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా చండూరు పట్టణంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కెజిబివిలలో బాలికలకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో 12 నుండి 15 సంవత్సరాల బాలికలకు ఆరోగ్య, రక్త పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు ప్రతి రోజు ఆకు కూరలు, కోడిగుడ్లు,పాలు ,చేపలు,పప్పు దినుసులు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఎడ్ల భిక్షం, పిఈటి కర్ణాకర్,కెజిబివి ప్రిన్సిపాల్ మంజుల, స్టాఫ్‌నర్స్ మంజుల,ఎఎన్ఎంలు సౌజన్య, సుకన్య, మంగమ్మ, మెహబూబి,అంగన్వాడీ టీచర్లు అనంతుల సునీత,రాపోలు సునీత, విజయనిర్మల, జగదీశ్వరి,ఆశాలు రాధ,స్వప్న, రేణుక,తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితురాలికి సహకరించిన స్నేహితుల బృందం

... ఉదారతను చాటిన స్నేహబంధం

చింతపల్లి,24సెప్టెంబర్,ప్రభాతవార్త:వారంతా చిన్ననాటి స్నేహితులు. కలిసి మెలిసి ఆటలు ఆడుకుంటూ చదువుకున్నారు. పెరిగి పెద్దయి ఎవరికి వారు జీవితాలలో స్థిరపడ్డారు. ఇంతలో తమతో చదివిన చిన్ననాటి స్నేహితురాలి భర్త అనారోగ్యంతో అకాల మృతి చెందాడన్న విషయం తెలిసి చలించిపోయారు.ఎలాగైనా స్నేహితురాలి కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకొని బృందంగా ఏర్పడి చేయి చేయి కలిపి చేతనైనంత సాయం అందించాలని నిర్ణయించుకున్నారు. తమ స్నేహితురాలి భర్త ఇటీవల అకాల మరణం చెందడంతో మేమున్నామంటూ వచ్చి తన చిన్ననాటి స్నేహితులు ఆమెకు ఆర్థిక సహాయం అందించిన సంఘటన మండలంలోని ఘడియ గౌరారం గ్రామంలో చోటు చేసుకుంది.ఘడియ గౌరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న నారిమల్ల యాదయ్య, ఇటీవల అనారోగ్యంతో మరణించాడు.అయితే తనతో చదువుకున్న పదవ తరగతి 2009-10 చిన్ననాటి మిత్రులందరూ మంగళవారం ఆమె కుటుంబాన్ని పరామర్శించారు.అంతేకాక ఆమెకు 15వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. మానవతా దృక్పథంతో స్నేహితురాలికి అండగా నిలిచి సహాయాన్ని అందజేసిన స్నేహితులను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సుంకోజు కిరణ్ ,గునమోని నరేష్,ఎన్.రాజు, ప్రసన్న,అనిత, సరిత,తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడుకు రెగ్యులర్ సర్వేయర్‌ను యమించండి



**చండూరు రూరల్,24సెప్టెంబర్,ప్రభాతవార్త:** గత కొంత కాలంగా మునుగోడు మండలానికి రెగ్యులర్ సర్వేయర్ లేకపోవడంతో చండూరు మండల సర్వేయర్ మునుగోడు మండలానికి ఇన్చార్జ్ సర్వేయర్‌గా అధనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారని ,దీంతో అదనపు పని భారంతోపాటుగా వ్యవసాయ రైతు భూ కొలతలు పెండింగ్‌లో ఉంటున్నాయని మునుగోడు మండలానికి రెగ్యులర్ సర్వేయర్‌ను నియమించాలని బిజెపి కిసాన్ మోర్చా నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కాసాల వెంకట్‌రెడ్డి కోరారు.ఈ మేరకు మంగళవారం చండూరు ఆర్డీవోకు వినతి పత్రం అందించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ చండూరు,మునుగోడు మండలాల వ్యవసాయ రైతుల భూ కొలతల సమస్య పెండింగ్‌లో లేకుండా ,ఇట్టి విషయమై రెవెన్యూ ఉన్నతాధికారులు సత్వర పరిష్కారం చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# వంటిల్లే అనేక ఔషధాలకు నెలవు

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

మనం నిత్యం ఆహారం తయారుచేసుకునే వంటిల్లే అనేక ఔషధాలకు నెలవు, వాటిని వాడే విధానం తెలుసుకుంటే ఆస్పత్రులకు వెళ్ళే అవసరం తగ్గుతుందని కామినేని మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా॥బాబాసాహెబ్ కూడగి, వైస్.ప్రిన్సిపల్ డా॥రంగారావులు అన్నారు.మంగళవారం వారి ఆధ్వర్యంలో మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో పోషణ మాసం-2024 కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఇంట్లో వాడుకునే కూరగాయలు, పండ్లు, గింజెలు, నిత్యావసరాలనుండి అతి తక్కువ ఖర్చుతో అత్యధిక మొత్తంలో శరీరానికి సరిపడా పోషణ ఎలా పొందవచ్చో తెలిపారు.పిల్లలకు, బాలికలకు, గర్భిణీలకు, బాలింతలకు పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు కమ్యూనిటీ మెడిసిన్ డిపార్ట్‌మెంట్ హెచ్‌ఓడి డా॥మారుతి శర్మ.పోషకాహారం తీసుకోవడం పట్ల అవగాహన కల్పిస్తూ పోషణ్ అభియాన్ కార్యక్రమం,సేవలను సద్వినియోగ పరుచుకోవాలని వైద్యులు మరియు సిబ్బంది తెలిపారు.అనంతరం పిల్లలకు, బాలికలకు,బాలింతలు, గర్భిణీలకు పండ్లు, మొలకెత్తిన గింజలను పంపిణీ



చేశారు.తమ గ్రామంలో ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి చక్కని ఆహారపు అలవాట్లతో పౌష్టికత పొందేందుకు ప్రజలకు అవగాహన కల్పించిన కామినేని వైద్య కళాశాల వైద్యుల కృతజ్ఞతలు తెలిపారు గ్రామ మాజి ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి.కార్యక్రమంలో వైద్యులు అశోక్ దేవ్, హిమజా, మోహిత్, కీర్తి రెడ్డి, యామిని, శ్రీనిజ, ఓం ప్రకాష్, ఎమ్ఎస్‌డబ్ల్యులు పరశురామ్, సైదులు, అనూష, స్వాతి, మేరి , కళ్యాణి, తబస్సుం, అలివేలు, గడ్డం రమేష్, బద్దం నగేష్, కళాశాల వైద్య విద్యార్థులు, అంగన్‌వాడి, ఆశా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన బోళ్ళ వెంకటరెడ్డి

కేతేపల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:



తిప్పర్తి మండల కేంద్రంలో కేతేపల్లి పోలీస్ స్టేషన్‌లో కానిస్టుబుల్‌గా పనిచేస్తూ అనారోగ్యంతో మరణించిన కిన్నె జానయ్య పార్థివ దేహానికి ఉమ్మడి నల్లగొండ డిసిఎంఎస్ చైర్మన్ బోళ్ళ వెంకట్‌రెడ్డి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు ఉట్కూరి సందీప్‌రెడ్డి, కేతేపల్లి మండల పార్టీ అధ్యక్షులు కంపసాటి శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపిపి పెరుమాళ్ళ శేఖర్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, తిప్పర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం సుధీర్, మాజీ ఎంపిటిసిలు ఎల్లయ్య, నాగేశ్వర్‌రావు, కాంగ్రెస్ నాయకులు కొశికిరెడ్డి, మనోహర్‌రెడ్డి, కప్పల సైదులు, రమేష్‌రెడ్డి, గంధమల్ల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిత్వ వికాసం సమ్మిళిత సామాజిక పరివర్తన ఎన్ఎస్ఎస్ లక్ష్యం

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



వ్యక్తిత్వ నిర్మాణం ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రతి పౌరుడు బాధ్యతగా మెలిగి దేశ సామాజిక రాజకీయ ఆర్థిక అంశాలను అర్థం చేసుకుని దేశ అభివృద్ధికి పాటుపడాలని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి అన్నారు.మంగళవారం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కోఆర్డినేటర్ మద్దిలేటి అధ్యక్షతన నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవానికి ఆయన పలువురు ప్రముఖులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఎంజియు పరిధిలోని శాఖలు వినూత్నమైన పద్ధతులలో సామాజిక అంశాలను స్పృశించడంలో తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి బుర్ర వెంకటేశం ఆదేశానుసారం బాలికల రక్షణ, మాదకద్రవ్యాల నిర్మూలన, యాంటి ర్యాగింగ్, స్వచ్ఛభారత్ వంటి అంశాలను ప్రతిబింబించేలా కార్యక్రమాలను నిర్వహించాలనే సూచనల మేరకు కార్యక్రమాలను రూపొందించామని తెలిపారు.సామాజిక అంశాలపై అవగాహన ద్వారా అధ్యయనంలో పరిష్కార మార్గాల అన్వేషణ అవసరమన్నారు.కార్యక్రమానికి ఏదుల అంజిరెడ్డి, ఓఎస్‌డి కొప్పుల అంజిరెడ్డి , అన్ని యునిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.అనంతరం వివిధ కళాశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.నృత్యం పాటల వంటి విభిన్న అంశాలలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో రామచంద్రుడు, నీలకంఠం, సైదులు. నాగరాజు, సుధాకర్, పిఓలు తదితరులు పాల్గొన్నారు.

# వరి వెదజల్లే పద్ధతి సాగుపై అవగాహన కార్యక్రమం

కేతేపల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :



మండలంలో ఐసిఏఆర్ భారతీయ వరి పరిశోధన సంస్థ, రాజేంద్ర నగర్ ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ ఇండియా సిఎస్ఆర్ ఫండ్ సహకారంతో నేరుగా విత్తే పద్ధతి వరి సాగుపై చేసే రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో వాతావరణ మార్పులు, అకాల వర్షాలు, తరిగిపోతున్న భూగర్భ నీటి వనరులు, వర్షాభావ పరిస్థితులు, విద్యుత్ సమస్య, కూలీల కొరత, వ్యవసాయ ఉత్పాదకాల ధరలు బాగా పెరిగిన పరిస్థితులలో సాగు ఖర్చు తగ్గించి, లాభదాయకత పెంచుకోవడానికి రైతులకు నేరుగా విత్తే వరిసాగుపై అవగాహన కల్పించడం జరిగింది. నేరుగా విత్తే వరిసాగుకు రూ. 8వేలు నుంచి 10 వేలు వరకు ఖర్చు తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఆఫీసర్ టి. వెంకయ్య, సేవాస్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్, మడల వ్యవసాయాధికారి పురుషోత్తం, విస్తరణకారి నాగరాజు యంగ్ ప్రొఫెషనల్ కె. అజయ్, డ్రోన్ ఆపరేటివ్ సతీష్, మరియు గ్రామ రైతులు బయ్య రాజేంద్రు, సుధాకర్‌రెడ్డి,జానిరెడ్డి, మల్లయ్య పాల్గొన్నారు.

# మంచినీటి ట్యాంక్‌ను కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:

చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలో అకారణంగా మంచినీటి ట్యాంక్‌ను కూల్చిన వారిపై చట్టప్రకారంగా చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు డిమాండ్ చేశారు. ఆగ్రామంలో జేసిబితో సగానికపైగా కూల్చివేసిన మంచినీటి ట్యాంకును వారు ఆపార్టీ నాయకులు, గ్రామస్తులతో కలిసి మంగళవారం పరిశీలించి మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే దివంగత నర్రా రాఘవరెడ్డి కోరిక మేరకు కృష్ణా నీరు సరఫరా సజావుగా సాగేందుకు నాటి రాజ్యసభ సభ్యుడు మధు మంజూరు చేసిన రూ. 3లక్షల ప్రత్యేక నిధులతో ట్యాంకుతో పాటు మరో రెండు ట్యాంకులను నిర్మాణం చేపట్టారని తెలిపారు. ఈ స్థలంలో గతంలో మంచినీరును అందించేందుకు నిర్మించిన ట్యాంకును అక్రమంగా జెసిబి



సహాయంతో కూల్చడం బాధాకరమని ట్యాంకును కూల్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామశాఖ నాయకులు బూరుగు విజయ్‌కుమార్, కార్యదర్శి బూరుగు శ్రీను, నర్రా భిక్షం రెడ్డి, వివిధ పార్టీల నాయకులు నర్రా నరేందర్‌రెడ్డి, బూరుగు వెంకన్న, భాస్కర్ గోపి, జాలి అంజయ్య, దండ రాంరెడ్డి, బూరుగు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త** పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యమని ఎన్ఎస్ఎస్ యూనిట్-1 వారు ప్రజలు అవ గాహన కల్పించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల




మరియు అధ్యాపకుల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యునిట్ -1 వారు స్వచ్ఛతా హీ సేవా -2024 కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు జెరిపోతుల భరత్ మరియు పార్టీ నాయకులు విద్యార్థులతో కలిసి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ వారు చేపట్టిన కార్యక్రమాలను అభినందించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజశేఖర్ రెడ్డి, సంపత్, కళాశాల ప్రిన్సిపల్ ఇస్మాయిల్, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి లడ్డు వ్యవహారంపై సిబిఐ విచారణ చేయాలి

చిట్యాల, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:



కలియుగ ఆరాధ్య దైవంగా ఆరాధించే తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు తయారీలో వాడే నెయ్యిలో జంతుపరమైన అవశేషాలతో లడ్డు తయారిపై వచ్చిన ఆరోపణలపై సిబిఐ విచారణను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరాలని కోట్లాది హిందూ భక్తుల మనోభావాలను గౌరవించాలని తెలంగాణ ఉద్యమ నేత బిజెపి రాష్ట్రనాయకుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ డిమాండ్ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సనాతన ధర్మాన్ని కాపాడాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించిన తీరు హిందువులకు కొండంత ధైర్యం స్ఫూర్తినిచ్చిందన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దేవాలయ పరిరక్షణ సనాతన ధర్మాన్ని కాపాడాలని అందుకు ప్రతి ఒక్క హిందువు కంకణబద్ధులై ఉండాలని బిజెపి నేత సంజయ్‌దాస్ పిలుపునిచ్చారు.

# కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



చిన్ననాడు కలిసి చదువుకుని తరువాత ఎవరి జీవితం వారిదిగా జీవనం సాగిస్తున్నప్పటికి ఆపదలో ఉన్న స్నేహితునికి అండగా నిలిచారు తోటి మిత్రులు.అనారోగ్యంతో అకాల మరణం చెందిన తోటి స్నేహితుని కుటుంబానికి అండగా ఆపన్న హస్తాన్ని అందరికీ ఆదర్శంగా నిలిచారు ఆ స్నేహితులు.మండలంలోని ఔరవాని గ్రామానికి చెందిన ముక్కాముల వెంకన్న మృతితో కుటుంబ పెద్దను కోల్పోయారు.వెంకన్నతో 2001-2002 సంవత్సరంలో పదవ తరగతి చదివిన మిత్రులు ఆ కుటుంబానికి అండగా నిలిచేందుకు ముందుకు వచ్చి రూ.28000/- ల ఆర్థిక సహాయం అందజేశారు పూర్వ విద్యార్థులు.తమను గుర్తుంచుకుని సహాయం అందించిన పూర్వ విద్యార్థులకు ఆ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నడిగోటి శేఖర్, రత్తిపల్లి గ్రామానికి చెందిన నర్సిరెడ్డి, లింగస్వామి, ఆంజనేయులు, ముక్కాముల నాగరా.ఉ, బంధువు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాగోదావరి జలాలు సముద్రం పాలైతున్నాయ్

## సాగర్ కాలువకు గండిపడి 20 రోజులైనా ఇప్పటికి దిక్కులేదు..తప్పుడు కేసులు పెడతామంటే ఊరుకోం

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త*

నల్లగొండ జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు దద్దమ్మలే..వీరికి కృష్ణాగోదావరి జలాలపై అవగాహన లేదని, నీళ్లన్నీ సముద్రం పాలై మన పంటలుఎండిపోతున్నాయని సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డిలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడారు. జిల్లా మంత్రులకు అక్రమ సంపాదన బ్లాక్ మెయిలింగ్ తప్ప పరిపాలన మీద సోయి లేదని, గత 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఉన్నటువంటి పరిస్థితులే ఈ తొమ్మిది నెలల కాలంలో పునరావృతమయ్యాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని తిరోగమనం వైపు నడిపిస్తుందని, రాష్ట్రంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పాలన పడకేసిదన్నారు. ఖమ్మం జిల్లా మంత్రుల అత్యాశ..అవగాహన లేమి కారణంగా సాగర్ ఎడమకాలువకు గండి పడిందని అరోపించారు.నాగార్జునసాగర్ ఎడమకాల్వకు గండిపడి 20 రోజులై పునరుద్దరణ చర్యలు పూర్తికాక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రంలో వ్యవస్థలన్ని సర్వనాశనం చేశారని, విద్య వైద్యంతో పాటు ప్రాజెక్టులకు నీళ్లు ఇవ్వలేని పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. జీఓ 33తో సూర్యాపేట, నల్లగొండ జిల్లాలకు నష్టం వాటిల్లిందని అరోపించారు. సుప్రీంకోర్టు అందరికి అవకాశం కల్పించాలని, ఉత్తర్వులు



ఇచ్చిన మెడికల్‌కౌన్సిలింగ్ ప్రారంభించకపోవడంతో మెడికల్ విద్యార్థులు అందోళన చెందుతున్నారన్నారు. గత పదేళ్ల కాలంలో కెసిఆర్ నాయకత్వంలో 1000గురుకులాలు, 30 మెడికల్ కళాశాలలు ప్రారంభమైంది ప్రజలు చూశారన్నారు. రాష్ట్రంలో అప్పుడే పోలీస్ రాజ్యం మొదలైందని, అక్రమ కేసులతోబెదిరిస్తున్నారన్నారు. జిల్లా ఎస్పీతో పాటు ఇతర పోలీస్ అధికారులు ఎమ్మెల్యేల హుకుం జారీ చేస్తే తప్పుడు కేసులు పెడతామంటే ఊరుకునేది లేదన్నారు. ప్రభుత్వ హయంలో జిల్లాలో కరువుకు, ఫ్లోరోసిస్ వ్యాధికి పరిష్కారం చూపించామన్నారు. అందరికి రుణమాఫీ చేయడంతోపాటు రైతు భరోసాను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డిసిఎంఎస్ జిల్లా వైస్‌చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, నాయకులురంగారెడ్డి, యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, చిట్టిబాబునాయక్, చౌగాని బిక్షంగౌడ్, పునాటి లక్ష్మినారాయణ, చిర్ర మల్లయ్యయాదవ్, పాలుట్ల బాబయ్య, వీరకోటిరెడ్డి, హాతీరాం, వింజం శ్రీధర్, పట్టణ అధికారప్రతినిధి ˇ శ్రీనివాస్‌యాదవ్, తిరందాస్ విష్ణు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

*మఠంపల్లి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూ రు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి నర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పారదర్శకతమైన ఓటర్ల జాబితాలను రూపొందించాలి

## -జిల్లా కలెక్టర్ హనుమంతుకే జెండగే

*భువనగిరి ప్రభాతవార్త:*

పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనలో ప్రతి ఇంటిని సర్వే చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు. మంగళవారం ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సమీక్షించారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని, బూత్ లెవల్ ఆఫీసర్ల ద్వారా ప్రతి ఇల్లు సర్వే చేయాలని, ఓటరు జాబితా సవరణపై, యాప్ వినియోగంపై బూత్ లెవెల్ ఆఫీసర్లకు పూర్తిస్థాయి అవగాహన ఉండాలని, ఫామ్ 6,7,8 దరఖాస్తులు పెండింగ్ ఉండకుండా చూడాలని తెలిపారు. ఎఆర్ఓలు, ఏఈఆర్ఓలు ప్రతి పోలింగ్ స్టేషన్‌ను నిర్ణీత సమయంలో తనిఖీ చేయాలని సూచించారు. సర్వేలో కుటుంబాల వివరాలు, అడ్రస్‌లు సరిగా పరిశీలించాలని, ఫోటోలు, అడ్రసులను, కొత్త పోలింగ్ కేంద్రాలకు చర్యలు తీసుకోవాలని సూచించారు. బూత్ లెవల్ అసిస్టెంట్లను నియమించేలా రాజకీయ పార్టీలకు తెలపాలని, డ్రాఫ్ట్ ఎలక్టోరల్ జాబితాలను రాజకీయ



పార్టీలకు అందించాలని తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేసి పోలింగ్ స్టేషన్‌లను విజిట్ చేసి వివరాలు తెలపాలని అన్నారు. జనవరి 1,2025 నాటికి 18 సంవత్సరాలు నిండబోయే ప్రతి ఒక్కరిని ముందస్తుగానే గుర్తించి ఓటరు నమోదు చేపట్టాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, జిల్లా రెవెన్యూ అదనపు కెలక్టర్ పి.బెన్ షాలోమ్, భువనగిరి రెవెన్యూ డివిజన్ అధికారి అమరేందర్, ఎలక్షన్ సెల్ డిప్యూటీ తహసిల్దార్ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎటిఎం కేంద్రాలు లేక ప్రజల అవస్థలు

## పట్టించుకోని బ్యాంకు అధికారులు

*మోతె,24సెప్టెంబర్,ప్రభాతవార్త:*

మోతె మండల కేంద్రంలో ఎటిఎం కేంద్రాలు అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నగదు అవసరం వచ్చినపుడు సకాలంలో ఏటిఎం కేంద్రాలలో డ్రా చేసుకోవడానికి అవకాశం ఉంటుంది.కానీ అవి లేకపోవడంతో జిల్లా కేంద్రమైన సూర్యాపేట,లేదా ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటి నుంచో ఎటిఎం కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నా ఆయా బ్యాంకు అధికారులు పట్టించుకోకపోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### అత్యవసరాలకు అవస్థే:

ఆసుపత్రికి వెళ్లాలన్నా, ఇతర అవసరాలకు ఖర్చు చేయాలన్నా కొందరు నగదు తీసుకునే వెసులుబాటు లేకపోవడంతో అవస్థలు తప్పడం లేదు. కొన్ని యాపులు అందుబాటులో ఉన్నా వాటిని ఎలా ఉపయోగించాలో తెలియని పరిస్థితిలో కొందరు ,మరి కొందరికి స్మార్ట్ ఫోన్‌లు సైతం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలో బ్యాంకులు అందుబాటులో ఉన్నా ఎటిఎం కేంద్రాలు లేక బ్యాంకులు లేదా జిల్లా కేంద్రానికి నిత్యం పరుగులు తీస్తున్నారు. ఫలితంగా సమయంతోపాటు వ్యయ ప్రయాసలకు గురి కావాల్సి వస్తోంది.

### వెయ్యికి 20 నుంచి 50 వసూల్:

వినియోగదారులను ఆసరాగా చేసుకొని కొందరు ప్రైవేట్‌గా వివిధ యాపులతో డబ్బులు డ్రా చేసి ఇస్తామంటూ ఆరిని నిలువు దోపిడీ చేస్తున్నారు. వెయ్యి రూపాయలకు 20 నుంచి 50 రూపాయల వరకు అక్రమంగా వసూలు చేస్తున్నారు. కొందరు నిరక్షరాస్యులు కావడంతో వారి అకౌంట్‌లో ఎంత డబ్బు డబ్బు తీస్తున్నారో తెలియని అయోమయ పరిస్థితి.ఇప్పటికైనా బ్యాంకు అధికారులు చొరవ చూపి ఎటిఎం కేంద్రం ఏర్పాటు చేసి అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు ,ఖాతాదారులు కోరుతున్నారు.

# రాష్ట్రంలోనే నెంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాం

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్)

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త*





మిర్యాలగూడ పట్టణాభివృద్ధికి ప్రత్యేకమైన ప్రణాళిక, కార్యాచరణతో పనిచేసి మిర్యాలగూడ మున్సిపాలిటీని రాష్ట్రంలోనే నెంబర్ వన్‌స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం లోమంగళవారం సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ మాలెంపాటి, మున్సిపల్ కమిషనర్ ఎండి యూసుఫ్‌తో కలిసి నిర్వహించినమున్సిపల్ అన్ని విభాగాల సిబ్బంది ప్రత్యేక సమావేశంలో అయన మాట్లాడుతూ స్వచ్ఛత ˇనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగామిర్యాలగూడ పట్టణంలోని అన్ని శివారు అవాస వార్డుల్లో అందరి సహకారంతో సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పారిశుద్ధ్య కార్మికులు తమ విధులను సామాజిక బాధ్యతతో చేపట్టి 'మన మిర్యాలగూడ' సాధనకు కృషిచేయాలన్నారు. మున్సిపాలిటీలో గతంలో జరిగిన తప్పులను పునరావృతం కాకుండా చూసుకోవడంతో పాటు సమస్య ఏదైనా పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అక్టోబర్ 2నగాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సహకరించాలని, బతుకమ్మ ఉత్సవాల వేడుకల్లో అడపడుచులకుఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది దృష్టికి వచ్చినప్రతి సమస్య పరిష్కారానికి మున్సిపల్ కమిషనర్‌తో కలిసి పనిచేస్తామన్నారు. మున్సిపల్ సిబ్బంది తమ విధులను అప్రమత్తతతో, సామాజికబాధ్యతతో చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో తహశీల్థార్ హరిబాబు, మున్సిపల్ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఎంఈవోల నియామకం

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 24 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని 7 మండలాలకు ఎంఈవోలను నియమిస్తూ పాఠశాల విద్యాశాఖ మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. అందులో భాగంగా ని యోజకవర్గంలోని 7 మండలాలకు ఎంఈవోలను పేర్లను ఖరారు చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. గతంలో 4, 5 మండలాలకు కలిపి ఒక ఎంఈవో ఉండేవారు. దీనివల్ల పాలనాపరమైన ఇబ్బందులు వస్తున్న విషయం పాఠశాల విద్యాశాఖ అధికారులు గుర్తించి అన్ని మండలాలకు ఎంఈవోలను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఆయా మండలాల పరిధిలోని సీనియర్ గెజిటెడ్ హెడ్ మాస్టర్లను ఈ పోస్టులలో నియమించడం జరిగింది. హుజూర్‌నగర్ భూక్యా సైదానాయక్ (ఎఫ్ఏసి), గరిడేపల్లికి పానుగోతు చ(త ˇనా యక్ (ఎఫ్ఏ సి)లను, అలాగే మఠం పల్లికి వె ంకటాచారి, మే ళ్లచెర ువుకు కె.వెం కటరెడ్డి, నేరేడుచర్లకు బి.సత ˇ్యనారాయణరెడ్డి, పాలకీడుకు ఈ.కాటయ్య, చింతలపాలెం ఎన్.శ్రీనివాస్‌లను 5 మండలాల నోడల్ అధికారులుగా, తాత్కాలిక ఎంఈవోలుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో అన్ని మండలాల్లో పాఠశాలల పర్యవేక్షణ పూర్తి స్థాయిలో నిర్వహించే అవకాశం ఉంటుందని ఉపాధ్యాయ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.



# గండ్ల పాపం బీఆర్ఎస్ నిర్వాకమే





-బురద రాజకీయాలు చేయవద్దు
-పంటలను కాపాడేందుకు కృషి
-నేడు సాగర్ నీరు విడుదల
-మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**నడిగూడెం,సెప్టెంబర్24, ప్రభాతవార్త :** సాగర్ ఎడమ కాలువకు గండ్ల పాపం బీఆర్ఎస్ నిర్వాకమేనని, గత ప్రభుత్వ పాలన నిర్లక్ష్యానికి నిదర్శనమే కాలువలకు, చెరువులకు గండ్లు పడ్డాయని రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం కాగిత రామచంద్రాపురం వద్ద మంగళవారం సాగర్ ఎడమ కాలువకు పడ్డ గండ్ల పూడ్చివేత పనులను పరిశీలించిన అనంతరం మంత్రి విలేకర్లతో మాట్లాడారు. లోపభూయిష్టమైన నిర్వహణ పనిదానికి తాజా ఘటన పరాకాష్ట అన్నారు. గత ప్రభుత్వం నీటిపారుదల శాఖను నిర్వీర్యం చేసిందని అన్నారు. వరదలపై బురద రాజకీయాలు చేయవద్దని, మంత్రి పేర్కొన్నారు. లస్కర్‌లతో సహా ఇంజనీర్‌లు, సిబ్బందిని నియమిస్తే ఇలాంటి సంఘటనలు జరిగేవి కావని మంత్రి పేర్కొన్నారు. కాంగ్రెస్ రైతు పక్షపాత ప్రభుత్వం అన్నారు. ఖరీఫ్ పంటలను కాపాడేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. నేటి ఉదయం సాగర్ నీటిని విడుదల చేస్తామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 700ల మంది ఏఈఈలను, 1800ల మంది లస్కర్‌లను నియమించినట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ నెల 26న ఎర్ర మంజలి కాలనీలో జలసౌదలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులమీదుగా నియామకపత్రాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. త్వరలో 1800ల మంది లస్కర్‌ల నియామకాలు జరుగుతాయని అన్నారు. దశాబ్ధకాల వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకే విపక్షం విమర్శలు చేస్తుందని అన్నారు. 50 సంవత్సరాల తరువాత సంబంధించిన విపత్తుగా పేర్కొన్నారు. పెద్ద విపత్తు నుంచి రాష్ట్ర ప్రజానీకాన్ని, రైతులను కాపాడేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలను తీసుకుంటుందని అన్నారు. ఎక్కడిక్కడ సమీక్షలు నిర్వహించి నష్టనివారణ చర్యలను చేపట్టామని అన్నారు. సూర్యాపేట జిల్లాలోని పలు ప్రాంతాల్లో పంట పొలాల్లో చేరిన నీటిని తొలగించేందుకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. సాఫ్ట్ టెండర్‌లను పిలిచి పునరుద్ధరణ పనులు చేపట్టామని అన్నారు. చెరువులకు, కాల్వలకు పడ్డ గండ్లను యుద్ధప్రాతిపదికపై పూర్తి గావించినట్లు స్పష్టంచేశారు. రైతాంగానికి ప్రభుత్వం బాసటగా నిలుస్తుందని అన్నారు. గత ప్రభుత్వ నిర్వాహకం సాగర్ ఆయకట్టు రైతాంగానికి శాపంగా పరిణమించిందని అన్నారు. ఇకనుంచి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. రామచంద్రాపురం వద్ద ఎడమ కాలువ గండ్ల పూడ్చివేతను యుద్ధప్రాతిపదికపై పూర్తి గావించామని అన్నారు. రాత్రి వేళల్లో సైతం పనులు చేపట్టిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. పరిస్థితిని సమీక్షించరు. ఈ కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యేనలమాద ఉద్మావతిరెడ్డి, కలెక్టర్ తేజన్ నందలాల్‌పవర్, నీటిపారుదల శాఖ అధికారి రమేష్‌బాబు, కాంగ్రెస్ నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, బూతుకూరి వెంకట్‌రెడ్డి, రాజేష్, లింగారెడ్డి, రవి, తహసిల్దార్ సరిత, ఎంపీడీవో సయ్యద్‌ఇమామ్, పలువురు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గుర్రంపోడు ఎంపిడిఓ మంజుల సస్పెన్షన్ సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్



నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త

గ్రామపంచాయతీలకు గడ్డి కోత యంత్రాలను కొనుగోలు చేయకపోవడం, మొక్కల పెంపకం, పారిశుద్ధ్యం, కంపోస్ట్ షెడ్ నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వంటి కారణాలతో గుర్రంపోడు ఎంపిడిఓ మంజుల సస్పెన్షన్. అనధికారికంగా విధులకు గైర్హాజరు కావడం, పారిశుద్ధ్యం, ఇతర కారణాలపై పెద్దవూర మండలం పులిచెర్ల గ్రామపంచాయతీ కార్యదర్శి కె.నాగరాజు ఉద్యోగం నుండి తొలగింపు. పారిశుద్ధ్యం క్రిమటోరియం నిర్వహణ పట్ల నిర్లక్ష్యం కారణంగా దామరచర్ల మండలం, వాచ్చ తండా జూనియర్ గ్రామపంచాయతీ కార్యదర్శి కె.స్వప్నను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి. పారిశుద్ధ్య కార్యక్రమాలలో భాగంగా అన్ని గ్రామపంచాయతీలకు గడ్డి కోత యంత్రాలను కొనుగోలు చేయాలని ఆదేశించినప్పటికి 37 గ్రామపంచాయతీలకు గాను కేవలం 10 గ్రామపంచాయతీలకు మాత్రమే గడ్డి కోత యంత్రాలను కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం వహించడం, అలాగే మొక్కల పెంపకం, కంపోస్ట్ షెడ్, పారిశుధ్య కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించకపోవడం వంటి కారణాల వల్ల నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల ఎంపిడిఓ మంజులను జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సస్పెండ్ చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మండల ప్రత్యేక అధికారులు, మండలస్థాయి అధికారులతో వివిధ అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా గుర్రంపోడు మండలంలో పారిశుద్ధ్య కార్యక్రమాలపై సమీక్ష సందర్భంగా నిర్లక్ష్యంపై గుర్రంపోడు ఎంపిడిఓను సస్పెండ్ చేశారు. గడ్డి కోత యంత్రాల కొనుగోలు చేయకపోవడం, మొక్కల పెంపకం, పారిశుద్ధ్య కార్యక్రమాలు, కంపోస్ట్ షెడ్ నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించినందుకు గాను గుర్రంపోడు ఎంపిడిఓను సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే పెద్దవూర మండలం పులిచర్ల గ్రామ ఔట్ సోర్సింగ్ గ్రామపంచాయతీ కార్యదర్శి కె.నాగరాజు మంగళవారం అనధికారికంగా విధులకు గైర్హాజరు కావడం, మండల ప్రత్యేక అధికారి గ్రామ సందర్శనలో అందుబాటులో లేకపోవడం, గ్రామంలో పారిశుద్ధ్యం, చెత్త సేకరణ ప్లాంటేషన్ తదితర విషయాల పట్ల నిర్లక్ష్యం కారణంగా ఉద్యోగం నుండి తొలగిస్తున్నట్లు తెలిపారు. అంతేకాక దామరచర్ల మండలం, వాచ్య తండా జూనియర్ గ్రామపంచాయతీ కార్యదర్శి కె.స్వప్న పారిశుద్ధ్యం, మొక్కల పెంపకం తదితర వాటి పట్ల నిర్లక్ష్యం కారణంగా విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. పారిశుద్ధ్య నిర్వహణ, సీజనల్ వ్యాధులు, మొక్కల పెంపకం తదితర అంశాల పట్ల జాగ్రత్తగా ఉండాలని పదేపదే చెప్పడంతో పాటు రాత పూర్వకంగా ఉత్తర్వులు జారీ చేసినప్పటికి నిర్లక్ష్యం వహించడం జరిగిందని విధుల పట్ల నిర్లక్ష్యం వహించే వారిని ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. పారిశుద్ధ్య లోపం కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలేందుకు అవకాశం ఉందని ముఖ్యంగా డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి జ్వరాలు సోకేందుకు ఆస్కారం ఉందని దోమల వల్ల ఈ వ్యాధులన్ని వస్తాయని దోమలు పెరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రత్యేకించి దోమల నివారణకు పాగింగ్‌తో పాటు గ్రామాలలో ముళ్ల పొదలు పిచ్చి మొక్కలు తొలగించేందుకు తప్పనిసరిగా ప్రతి గ్రామపంచాయతీకి గడ్డి కోత యంత్రాలను కోనుగోలు చేయాలని నీరు నిల్వ ఉండే చోట ఆయిల్ బాల్స్ వేయాలని మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆయన మరోసారి తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు గ్రామాలు సందర్శించినప్పుడు తప్పనిసరి గ్రామంలో శానిటేషన్‌తో పాటు అంగన్‌వాడీ, పాఠశాలలు అన్నింటిని పరిశీలించాలని వన మహోత్సవ కింద పెంచిన మొక్కలు వీటన్నిటిని తనిఖీ చేయాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, మండలాల ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

## తహసీల్దార్ కార్యాలయం ఆధునీకరణకు ఆదేశం

-ఎమ్మెల్యే నిధుల నుండి 25లక్షలు కెటాయించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**నల్లగొండ, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** నల్లగొండ తహసీల్దార్ కార్యాలయ ఆధునీకరణకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంగళవారం సత్వర ఆదేశాలు జారీ చేశారు. దాదాపు రూ.25లక్షల ఎమ్మెల్యే నిధులతో నల్లగొండ తహసీల్దార్ కార్యాలయం ఆధునీకరణకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సీనిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మీటింగ్ హాల్, విజిటర్‌స రూమ్, టాయిలెట్లు అన్నింటిని పూర్తిగా ఆధునీకరించాలని అధికారులకు ఆదేశాలు నల్లగొండ పట్టణ తహసీల్దార్ కార్యాలయం ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డికి సూచించారు.

## పవర్లూమ్ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి: సీపీఎం

*నల్లగొండ, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:*



ఇండ్లు లేని నిరుపేద పవర్లూమ్ కార్మికులకు 120గజాల స్థలం ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వ రూ.5లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.5లక్షలు ఇంటి నిర్మాణానికి ఇవ్వాలని సీపీఎం పట్టణ కార్యదర్శి ఎండీ సలీం డిమాండ్ చేశారు. మంగళ వారం నల్లగొండ పట్టణంలోని 17, 35 వార్డుల సీపీఎం శాఖ మహాసభ పద్మనగర్‌లో జరిగింది. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ జీవనోపాధి కోసం వివిధ ప్రాంతాల నుండి పట్టణానికి వలస వచ్చి అద్దె ఇండ్లలో నివాసం ఉంటూ పవర్లూమ్ కార్మికులుగా జీవనం పొందుతున్న వీరికి ఇండ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కుటుంబంలో ఒక మనిషి మరణిస్తే ఎక్కడ ఉంచి దహన సంస్కారాలు చేయాలో అర్థం కాని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. పవర్లూమ్ పరిశ్రమ సంక్షోభంలో చిక్కుకొని నేసిన వస్త్రాలు అమ్ముడుపోక సరైన కూలీ గిట్టుబాట్టు గాక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పవర్లూమ్ కార్మికులకు అద్దె ఇల్లు భారంగా మారాయని అన్నారు. ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు అందడం లేదని అన్నారు. అర్హత కలిగిన వారందరికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పెన్షన్లు, రేషన్ కార్డులు, అంత్యోదయ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య పాల్గొని ప్రసంగించారు. అనం తరం సీపీఎం శాఖ కార్యదర్శి గంజి నాగరాజు, సహాయ కార్యదర్శి ఎస్‌కె.జానీలని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీనియర్ సభ్యులు పెండెం రాములు అధ్యక్షతన జరిగిన మహాసభలో శాఖ సభ్యులు మేడిపల్లి సత్తయ్య, పొట్టబత్తుల దశరథ, పెండెం బుచ్చి రాములు, దేవులపల్లి గిరిబాబు, దొమ్మటి యాదగిరి బీమనపల్లి వీరయ్య, నిమ్మనగోటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## యువ మోర్చా ర్రాష కార్యవర్గ సభ్యుడిగా రౌతు కళ్యాణ్

**కోదాడ ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పట్టణానికి చెందిన రౌతు కళ్యాణ్‌ను మంగళవారం ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం నియమించినట్లుగా ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. తనకు చిన్ననాటి నుంచి బీజేపీ పార్టీ సిద్ధాంతాలు, దేశభక్తి అంటే ఎంతో ఇష్టమని, గత పది సంవత్సరాలుగా నిస్వార్ధంగా తాను పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి తనను రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమించేందుకు సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి, కోదాడ కన్వీనర్ కనగాల నారాయణలకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల పట్ల రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపుమేరకు పనిచేసి భారతీయ జనతా పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

# విష జ్వరాల నుండి ప్రజలను కాపాడాలి

### .రైతు భరోసాను వెంటనే అమలు చేయాలి

### -మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ, సెప్టెంబర్ 24 (ప్రభాతవార్త)

విష జ్వరాల నుండి ప్రజలను కాపాడాలని, ప్రభుత్వ అసుపత్రులలో మెరుగైన వైద్యం అందించాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యేజూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో అయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోప్రజాపాలన సాగుతుందని గొప్పలు చెప్పుకునే ప్రజాప్రతినిధులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదన్నారని, ప్రైవేట్అసుపత్రిలో వైద్య దోపిడిని అరికట్టాలని, గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ వైద్య బృందాలను పంపించి పేద ప్రజలకు వైద్య సేవలందించాలనికోరారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో సురక్షితమైన మంచినీరందించాలని, పంటలు ఎండిపోకుండా సాగు నీరు ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు అన్యాయం చేసే విధంగా కొత్తగా తీసుకొచ్చిన నాలుగు కార్మిక వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకునే విధంగా కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకరావాలన్నారు. కనీస వేతన చట్టం అమలు అయ్యే ధంగా చూడాలని,రాష్ట్రంలో ఇంకా 30శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదని, అర్హులైన రైతులందరికి రుణమాఫీ



చేయాలన్నారు. ప్రస్తుతం వ్యవసాయ సీజన్కొనసాగుతుందని, రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం ఇవ్వకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యక్తులను అప్పుల కోసం ఆశ్రయిస్తున్నారని, వెంటనేరైతుబంధు ఆర్థిక సాయం చేయాలన్నారు. మిర్యాలగూడ, నల్లగొండ ప్రాంతాల్లో అంతర్గత డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, దాని ఫలితంగామురుగు నీరు రోడ్లపై చేరి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని తక్షణమే డ్రైనేజీ పనులను పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బీకార్ మల్లేష్, జిల్లా కమిటి సభ్యులు రవినాయక్, డాక్టర్ గౌతమ్‌రెడ్డి,రాగిరెడ్డి మంగారెడ్డి, వరలక్ష్మి, ఎండి అంజాద్, లక్ష్మినారాయణ, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ వార్త

## దాతలు ముందుకు రావడం అభినందనీయం

### ఎంఇఓ బాలాజీనాయక్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 24 (ప్రభాతవార్త)



ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలకు దీటుగా సౌకర్యాలు కల్పించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని మండల విద్యాధికారి ఎం.బాలాజీనాయక్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం రాయినిపాలెంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో దాతల సహకారంతో విద్యార్థులు టై,షూ,బెల్ట్, మైక్ బహుకరించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సమాజ సహకారం అవసరమన్నారు. అనంతరందాతలు కాకునూరి విజయకుమార్, దూపాటి వెంకటేశ్వర్లులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్రప్రసాద్,శ్రీధర్‌రెడ్డి, పాఠశాల కమిటి అధ్యక్షురాలు మంద రజిత, ఉపాధ్యాయులు నాగార్జునరెడ్డి,సీతారాం, వెంకటయ్య, విజయభాస్కర్, రాధాకృష్ణ, గ్రామ పెద్దలు పోలగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు విద్యతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలి

వేములపల్లి, సెప్టెంబర్ 24 (ప్రభాతవార్త)

బాలికలు విద్యతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని, ఎలాంటి మానసిక వత్తిడి గురికావద్దని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పరిమి రజిని అన్నారు.మంగళవారం దామరచర్ల ప్రాజెక్ట్ పరిధిలోని స్థానిక జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పోషణమాసోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని, బాల్య వివాహాలు చేసుకోరాదని, 18ఏళ్ల నిండిన తర్వాతనే వివాహం చేసుకోవాలన్నార.విద్యార్థినిలు మంచి పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని, జొన్నలు, శనగలు, బెల్లం ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. సమతుల్యమైన అహారం తీసుకోవడంతో రక్తహీనత లేకుండా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బి.రమేష్, ఉపాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డి,



వెంకట్‌రెడ్డి, ఉపేందర్, యాదమ్మ, శాంతకుమారి,నాగశ్రీ, సుధాకర్, పిహెచ్ఎన్ భాగ్యలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పి అనూష, అంగన్‌వాడీ టీచర్లు రోజా, పద్మ, శశికళ, శోభారాణి, ఎఎన్ఎం శైలజ, కవిత, ఆశ విజ్జేశ్వరతదితరులు పాల్గొన్నారు.

## రహదారిపై నాట్లు వేసి బిఆర్ఎస్ నిరసన

నేరేడుచర్ల సెప్టెంబర్ 24 (ప్రభాతవార్త)



బురదమయమైన కనకదుర్గ గుడికి వెళ్లే రహదారిపై నాట్లు వేసి మంగళవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని పాత నేరేడుచర్ల నుండి కనకదుర్గమ్మ దేవాలయానికి వెళ్లే 50 ఫీట్ల రోడ్డులో ఇటీవల కురిసిన వర్షానికి రహదారి మొత్తం బురదమయమైంది. నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు రాపోలు నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో రాజీవ్ సొసైటి చైర్మన్ బాదె నాగరాజు, అడ్వకేట్ చిత్తం విశ్వనాధం, కర్రి సతీష్‌రెడ్డి, తక్కెళ్ల నాగార్జునలతోపాటు కార్యకర్తలతో కలిసి రోడ్డుపై నాటువేసి అధికారుల పని తీరును ఎండకట్టారు. ఈ సందర్భంగా రాపోలు నవీన్ మాట్లాడుతూ మున్సిపాల్టీ పరిధిలోని ప్రధానరహదారులపై తారు, సిమెంట్ వేస్తూ సామాన్య ప్రజలు వెళ్లే రోడ్డును నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రజలు ఎంత దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్నారని విమర్శించారు.అధికారులు, మున్సిపల్ పాలకవర్గానికి అర్థం కావాలని ఈ నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, గోపి, రవి, లీలా, జానకమ్మ, యాదమ్మ, ఉమ, పద్మావతి, హుస్సేనమ్మ, ఉమారాణి పాల్గొన్నారు.

# అయిల్ ఫామ్ తోటల పెంపకంపై రైతులు అధిక లాభాలు పొందాలి

### -ఉద్యాన, పట్టు పరిశ్రమశాఖ అధికారి వివిఎస్ సాయిబాబా

మిర్యాలగూడ, సెప్టెంబర్ 24 (ప్రభాతవార్త)

రైతులు ప్రభుత్వ సబ్సిడిని ఉపయోగించుకొని అయిల్ ఫామ్ తోటల సాగుతో విరి విరిగా లాభాలు పొందవచ్చునని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమలశాఖ అధికారి వివిఎస్ సాయిబాబా అన్నారు. మంగళవారం పట్టణంలోని రైతువేదికలో పతాంజలి సంస్థ, హార్టికల్చర్‌శాఖ అధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన రైతు శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. సుమారు 170 మంది రైతులు హాజరైన సమావేశంలో అయిల్‌ఫామ్ తోటల సాగుకు ప్రభుత్వం అందించే సబ్సిడి, సాగులో చేపట్టాల్సిన జాగ్రత్తలపై హార్టికల్చర్ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ రైతులకు వివరించారు. సీనియర్ అగ్రనమిస్ట్ డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ అయిల్‌ఫామ్ తోటల పెంపకంలోభూమి, నీటి యాజమాన్యాలు, ఎరువుల వినియోగంపై రైతులకు పూర్తి అవగాహన కల్పించారు. తోటలలో అంతర్ పంటల సాగు విధానంపై వివరించారు. ప్రస్తుతంఉన్న అయిల్ ఫామ్ గెలల ధర 14,392 రూపాయలుండగా, టన్నుకు రూ.1500 నుండి 1700 వరకు పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం జిల్లాలోపదివేల ఎకరాల్లో



అయిల్‌ఫామ్ తోటలు సాగు చేస్తున్నారని తెలిపారు. త్వరలోనే ఉమ్మడి జిల్లాలో అయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తామని పతంజలి ఫుడ్స్ లిమిటెడ్‌డిజిఎం బి.యాదగిరి తెలిపారు. అత్యధిక లాభాలు వచ్చే అయిల్‌ఫామ్ తోటల పెంపకంపై రైతులు దృష్టి సారించి లాభాలు పొందాలన్నారు. సాగులో మెలకువలుఎప్పటికప్పుడు తెలిపేందుకు హార్టికల్చర్ డివిజన్ అధికారిణి షేక్ మోహరీన్ నసీమా అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్యాంసుందర్‌రెడ్డి, రవినాయక్, మురళి, ఎంఐ ఇంజనీర్ నాగరాజు, పతంజలి ఫుడ్స్ జిల్లా మేనేజర్ నర్రా రవీందర్‌రెడ్డి, మిర్యాలగూడ వ్యవసాయాధికారి సైదానాయక్, సుధాకర్, పతాంజలి, డ్రిప్ ఇరిగేషన్ సిబ్బంది, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీల సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు

మేళ్లచెరువు సెప్టెంబర్ 24 (ప్రభాతవార్త)

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాల్లో భాగంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయితీల సిబ్బందికి అన్ని రకాల ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిడివో ఖాజా అజ్జర్ అలీ, ఎంపివో తిరునగరు గోపి, డాక్టర్ సీతా మహాలక్ష్మి, డాక్టర్ సతీష్, సిహెచ్‌వో వినోద్‌కుమార్, రాజకుమార్, అబ్దుల్ ఫరీద్, ఆకాశపు పవన్‌కుమార్, మోసిన్, గురవారెడ్డి, ఉపేందర్, నాగేంద్రబాబు, నాగలక్ష్మి, రషీద్, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, దీప్తి, రాజశేఖర్‌రెడ్డితోపాటు అన్ని గ్రామ పంచాయతీల సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## వైభవంగా హనుమా చాలీసా పారాయణములు

మేళ్లచెరువు సెప్టెంబర్ 24 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమా చాలీసా పారాయణములు, వివిధ రకాల పూలమాలలతో, సింధూరంతో అలంకరణ, తమలపాకులతో సహస్రనామ అర్చనలు, హారతులు, విశేష పూజలు, అభిషేకములు, అన్నప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజనలు, గుడి సేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో శెట్టి రాజకుమార్, సుదర్శనం మోహనకృష్ణమాచార్యులు, కృష్ణ ప్రసాద్ పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# యూరియా మోతాదు వాడకం తగ్గించాలి

## జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి

పెన్‌పహాడ్,24సెప్టెంబర్,(ప్రభాతవార్త):

రైతులు వరి పొలాల్లో యూరియా వాడకం మోతాదును తగ్గించాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని మలిగిరెడ్డి సైదిరెడ్డి,దండెంపల్లి దేవేందర్,ఎర్రబోయిన సైదులుల వరి పొలాలను పరిశీలించి మాట్లాడారు. వరిలో ఆకుచుట్టు పురుగు ఉధృతిని గమనించడం జరిగిందని దీని నివారణకు క్లోరిపైరి పాస్ 20ఈసిని ఎకరానికి 3ఎంఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. దోమపోటు నివారణకు మొదలుకు 20-30 దోమల ఉధృతినిబట్టి కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రాముల చొప్పున పిచికారీ చేయాలని,పొటాష్ ఎరువుల వాడకం పూర్తిగా తగ్గించిన రైతులు చిరు పొట్ట దశలో ఎకరానికి 20 కెజిల ఎంఒపిని చల్లుకోవాలని తెలిపారు. ఈ



కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.అనిల్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు సందర్య,రాకేష్, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిరోధక చట్టం అమలు చేయాలి

పెన్‌పహాడ్,24సెప్టెంబర్,(ప్రభాతవార్త):



బాల్య వివాహాల నిరోధక చట్టాన్ని ప్రభుత్వాలు అమలు చేయాలని కైలాష్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ మండల కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ వగ్గు సోమన్న అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల మహిళా సమైక్య కార్యాలయంలో బాల్య వివాహాల నిరోధ చట్టంపై మహిళలకు అవగాహన కల్పించి మాట్లాడారు.చట్టం ప్రకారం 18 సంవత్సరాలు నిండని అమ్మాయికి , 21 నిండని అబ్బాయిలకు వివాహాలు జరిపిస్తే 2 సంవత్సరాలు జైలు శిక్ష,లక్ష రూపాయల జరిమానా విధిస్తారని తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.అనంతరం మహిళలతో బాల్య వివాహరహిత మండలంగా మార్చేందుకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో శ్రీనిధి మేనేజర్ జ్యోతి, ఎపిఎం అజయ్ నాయక్, ఎంఎస్ అధ్యక్షురాలు ఉట్కూరి మంజుల , కార్యదర్శి భూక్య నాగమణి, కమిటి సభ్యురాలు ఉపేంద్ర, అకౌంటెంట్ స్వరూప, వివోఏలు మహిళలు ,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో సోనియా ప్రతిభ

తిరుమలగిరి,24సెప్టెంబర్,(ప్రభాతవార్త):

న్యూఢిల్లీలో ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి ఇన్స్పైర్ పోటీల్లో మండలంలోని దుగ్గేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సంక్రాంతి సోనియా జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందుకూరి బాబు తెలిపారు. మంగళవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఇన్స్పైర్ మానక్ ప్రదర్శనలో నిర్వహించిన ఇన్స్పైర్ బైక్ వైపర్ ఎగ్జిబిట్ ఉపాధ్యాయులు ,గైడ్ ముదిరెడ్డి రాంరెడ్డి మార్గ నిర్దేశంలో ఆమె ప్రదర్శించిన ప్రతిభాపాటవాలు పలువురిని అబ్బురపరిచాయని తెలిపారు. ఈ సందర్భంగా వారిని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు. అదేవిధంగా మండల స్థాయిలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులు వివిధ విభాగాల్లో నిర్వహించిన క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు గుర్తింపు తీసుకొచ్చిన ఉపాధ్యాయులు మజ్జిగ కరుణాకర్‌రెడ్డిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దశరథరామ్, శ్రీలత, సోమయ్య, రామ్‌రెడ్డి, మియా జానీ,రాశిపలి కనకమహాలక్ష్మి,అలివేలు ,తదితరులు ఉన్నారు.



# క్షయ రహిత సమాజం కోసం కృషి చేద్దాం

## డా,కళ్యాణ్ చక్రవర్తి

తిరుమలగిరి,24సెప్టెంబర్,(ప్రభాతవార్త):



అంటువ్యాధి అయిన క్షయవ్యాధి నియంత్రణకు వ్యాధిపట్ల ప్రజలకు అవగాహన కల్పించి నూరు శాతం పరీక్షలు నిర్వహించాలని జిల్లా క్షయ నియంత్రణ అధికారి డా.కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి క్షయ రోగుల వివరాలు, మందుల పంపిణీ తెలుసుకుని,వ్యాధి నియంత్రణపై అప్రమత్తతో కూడిన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిహెచ్‌సి పరిధిలోని అన్ని ఉప కేంద్రాలలో వైద్య ఆరోగ్య సిబ్బంది క్షయ కేసులను గుర్తించి వారికి పరీక్షలు నిర్వహించాలన్నారు. నిరంతరంగా వారం రోజులకుపాటు దగ్గు,జ్వరం వస్తే పరీక్షలు జరపాలని అదేవిధంగా మధుమేహం, అధిక రక్తపోటు గలవారితోపాటు కోవిడ్ బారిన పడి ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి ,ఇటుకబట్టీలు,మిల్లుల్లో పని చేసే కార్మికులకు విధిగా క్షయ పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గుర్తించిన 30 కేసులకు అందుతున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షయ పరీక్షల్లో స్థానిక పిహెచ్‌సి 80 శాతం ప్రగతిలో ఉందని,వాటిని పెంచాలన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కమలమ్మ, వైద్యారోగ్య సిబ్బంది పుట్టా గోపాల్‌రెడ్డి,యాదమ్మ, వెంకన్న,తదితరులు ఉన్నారు.

# రాజాపేట మండలంలో ముమ్మరంగా సభ్యత్వ నమోదు

రాజాపేట (ప్రభాతవార్త):



భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం రాజాపేట మండలం బొందుగుల, రేణికుంట, బేగంపేట, వెంకటాపురం, రాజాపేట గ్రామాలలో మంగళవారం భారీగా జరిగింది. గత పది సంవత్సరాలుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి గ్రామాలలో రైతులు, ప్రజలు నుండి మంచి స్పందనతో భారతీయ జనతా పార్టీలో సభ్యత్వ నమోదు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏసి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి గంధ్ర నర్సింగరావు, బూరుగు శేఖర్ రెడ్డి, మాయ కోటిరాజు, రాజ్యం నగేష్, వట్టెం శ్రీకాంత్, మెండు భగవాన్ రెడ్డి, కొత్త ప్రసాద్, కర్రే శ్రీశైలం, ముత్యం రాజు, మండల సభ్యత్వ ప్రముఖ్ దాచేపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.




# స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

నూతనకల్,24సెప్టెంబర్,(ప్రభాతవార్త):



స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సిహెచ్ఓ చరణ్ నాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తాళ్ల సింగారం ,ఎడవెల్లి , ఎర్రబాడు గ్రామాలలో గ్రామ పంచాయతీ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ,వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు,గ్రామ పంచాయతీ సిబ్బంది,తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర స్థాయి సమావేశానికి బయలుదేరి వెళ్లిన

## మండల రేషన్ డీలర్లు

నూతనకల్,24సెప్టెంబర్,(ప్రభాతవార్త):



రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్‌లోని పటాన్ చెరువులో తలపెట్టిన రాష్ట్ర స్థాయి డీలర్ల సమావేశానికి మంగళవారం మండల రేషన్ డీలర్లు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ డిమాండ్ల సాధనకు ప్రభుత్వం సహకరించి రేషన్ డీలర్ల అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు కాసోజు శంకర్,కార్యదర్శి జహంగీర్,మారయ్య,కృష్ణమూర్తి,కృష్ణారెడ్డి,సంజీవ,భద్రాచలం,కోటయ్య,వెంకన్న, అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడం అందరి బాధ్యత

పెన్‌పహాడ్,24సెప్టెంబర్,(ప్రభాతవార్త):



మొక్కలు నాటడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతినిధి కేసరి శోభారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని లింగాల గ్రామంలో భారత ప్రధాని నరేంద్రమోడి జన్మదినం సందర్భంగా వారం రోజుల మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా ఆమె మొక్కలు నాటి మాట్లాడారు. నరేంద్రమోడి దేశంలో సుభిక్ష పాలన అందిస్తున్నారని దేశ ప్రజలు మోడి పరిపాలన కోరుకుంటున్నారని,అందుకే మూడోసారి కూడా బిజెపిని ప్రజలు అధికారంలోకి తీసుకొచ్చారని అన్నారు.మోడి ఇలాంటి పుట్టినరోజు కార్యక్రమాలు కలకాలం జరుపు కోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు దుర్గయ్య, సైదులు,కృష్ణయ్య ,రమేష్, మహబూబ్ అలీ, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేకనే విమర్శలు



ఆలేరు ప్రభాతవార్త:
ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి చూసి మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఓర్వలేకపోతున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్ మండిపడ్డారు. మంగళవారం పట్టణ కేంద్రంలో స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవనంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అత్యుత్యాహం తోటి నల్లగొండ ముద్దుబిడ్డ ఆర్ అండ్ బి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుంది. అంటే అందులో ప్రధాన పాత్ర వారి కృషి తోటి నేడు మల్లన్న సాగర్ ప్రాజెక్టు నీళ్ల విడుదల చేయడం జరిగింది. అలాంటి వ్యక్తి మీద మీరు నిందలు వేయడం సరికాదు. మీరు 10 సంవత్సరాల్లో చేయలేని అభివృద్ధి ఈరోజు ఆలేరు ముద్దుబిడ్డ బీర్ల ఐలన్న నాయకత్వంలో ఆలేరు అభివృద్ధి జరుగుతుంది, ఇది ఓర్వ లేక మీరు ఈ విధంగా నిందలు వేయడం సరికాదన్నారు. ఈరోజు మిమ్మల్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, మీరు కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శించు స్థాయి కాదని, ఖబర్దార్, ఒకసారి ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సహించారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ సాగర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు ఎగ్గిడి యాదగిరి, సముద్రాల సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి ముదిగొండ శ్రీకాంత్, ఓబీసీ రాష్ట్ర మెంబెర్ ఎగ్గిడి శ్రీశైలం, చింతల పని శ్రీనివాస్ రెడ్డి, కలకుంట్ల లోకేష్, కొన్నె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి రాష్ట్ర స్థాయి సదస్సుకు భారీగా తరలి వెళ్లిన రేషన్ డీలర్లు



ప్రభాతవార్త బొమ్మలరామారం:
కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే డీలర్లు ఎదుర్కొంటున్న దీర్ఘ కాలిక సమస్యలను పరిష్కరిస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్ పటాన్ చెరువులో మంగళవారం జరిగిన రేషన్ డీలర్ల రాష్ట్రస్థాయి సదస్సుకు బొమ్మలరామారం మండలం నుంచి అధిక సంఖ్యలో డీలర్లు హైదరాబాద్‌కు తరలివెళ్లారు. అంతకుముందు బొమ్మలరామారం తహసిల్దార్ కార్యాలయం ముందు జరిగిన విలేకరుల సమావేశంలో రేషన్ డీలర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సూర్పి వెంకటేశం గౌడ్, మండల శాఖ అధ్యక్షులు దిరావత్ దశరథ నాయక్ మాట్లాడుతూ.. అధికారమొచ్చి పది నెలలు దాటుతున్న రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని వారు ఆరోపించారు. రేషన్ తమ సమస్యల పరిష్కారం కోసం పటాన్ చెరువు ఎమ్మెల్యే, రాష్ట్ర రేషన్ డీలర్ల గౌరవ అధ్యక్షులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి సదస్సులో తమ సమస్యలను పరిష్కారం లభిస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సదస్సుకు బొమ్మలరామారం మండలం నుండి బయలుదేరిన వారిలో డీలర్లు బేతాళ సంధ్య, శ్రీనివాస్, తిరుమల మంగ ప్రకాష్ గౌడ్, గోవింద్ గౌడ్, శివకుమార్, సిద్దగాని మురళి గౌడ్, స్వయంప్రభ సునీత, తాడెం అరుణ, ఆంజనేయులు, శివకుమార్, జంగయ్య, యాదగిరి, టాను యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేయడం అత్యంత హేయమైన చర్య

### -మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



భువనగిరి ప్రభాతవార్త:
మాజీ మంత్రి, నర్సాపూర్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఇంటిపై కాంగ్రెస్ గూండాలు దాడి చేయటం అత్యంత హేయమైన చర్యనని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దాడికి పాల్పడిన కాంగ్రెస్ గుండాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ దాడులతో సునీతా లక్ష్మీరెడ్డి వంటి బలమైన నాయకుల మనోస్థైర్యాన్ని దెబ్బతీయలేరని ఆమె హెచ్చరించారు. ఇందిరమ్మ పాలన తెస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రాష్ట్రంలో రాక్షసపాలన కొనసాగిస్తున్నదని, రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణను బీహార్ మాదిరిగా మార్చేస్తున్నారని, ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని మాజీ ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్ నేతలు నిలదీస్తుంటే సరియైన సమాధానం చెప్పలేక దాటవేసే ధోరణి అవలంబిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి త్వరలోనే తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఆమె హెచ్చరించారు.

## ఆలయ గోశాలలో మొక్కలు నాటిన ఆలయ అధికారులు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:
యాదగిరిగుట్ట సమీపంలోని మల్లాపురం గ్రామంలో స్వామివారి గోశాలలో మంగళవారం టీజీ ఎస్పీఎఫ్ వారి ఆధ్వర్యంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి భాస్కరరావు వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఆలయంలో విధులు నిర్వహిస్తున్న ఎస్పీఎఫ్ ఉన్నతాధికారులు, సిబ్బంది, ఆలయ అధికారులు పాల్గొన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో సుమారు 200 పండ్ల మొక్కలను నాటడంతోపాటు వాటిని సంరక్షించే బాధ్యత కూడా ఎస్పీఎఫ్ అధికారులు తీసుకున్నట్లుగా తెలిపారు. శ్రీనాధన, డిఆర్ఎల్ రాజు, సీఐ శేషగిరిరావు, ఎస్ఐలు, ఏఎస్ఐలు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు, ఎస్పై అనిల్, ఏఎస్ఐలు కనకయ్య, రాజయ్య, కానిస్టేబుల్ నందు, యాదగిరి, రామ్ రెడ్డి, బాలాజీ, వినయ్ పాల్గొన్నారు.




## పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

గుండాల ప్రభాతవార్త:



మండలంలోని మరిపడిగ, నూనెగూడెం గ్రామాల్లో అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ మాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎండి.యాకూబ్ పాషా మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పోషణ ఆహార విలువల గురించి తెలియజేశారు. ఆకుకూరలు, పప్పునటవ ధాన్యాలు, పాలు, పండ్లు, గుడ్లు తినడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా బలంగా పుడతారని తెలిపారు. ప్రతిరోజు గర్భిణీ స్త్రీలు అంగన్వాడీ సెంటర్‌కి వచ్చి పాలు గుడ్లు తీసుకోవాలని, ఆరోగ్యం గురించి సమస్యలు ఉంటే తెలుపాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆనంతుల కలమ్మ, స్వరూప, ఆశ వర్కర్లు భాగ్యమ్మ, కళమ్మ, శ్రీలత, రేణుక, అశ్విని, రమ్య, మానస, అంగన్వాడీ ఆయాలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా

అడ్డగూడూరు ప్రభాతవార్త:



ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. మండలంలోని లక్ష్మీదేవికాలువ గ్రామానికి చెందిన భారాస కార్యకర్త పరిపాటి వెంకటేష్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందాడు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం కొండంపేట గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఆలకుంట్ల ఉప్పలయ్య భార్య మల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందగా వారి ఇంటికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ చైర్మన్ మహేంద్రనాథ్, నాయకులు సత్యం గౌడ్, జనార్దన్ రెడ్డి, కుమారస్వామి, బట్ట వెంకటయ్య, వెంకన్న, పరమేష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారికి సన్మానం

భువనగిరి ప్రభాతవార్త:



జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన నర్సింహారావును వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి(డిడబ్ల్యూఓ) నర్సింహారావు మాట్లాడుతూ.. జిల్లాలోని మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధులు సంక్షేమానికి అందరి సహకారం అవసరం అన్నారు. జిల్లాలోని అన్ని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజా సంఘాల ప్రతినిధుల సహకారంతో సమస్యలను పరిష్కరం చేయుటకు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ధరణికోట నర్సింహ్మా, బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్, విహెచ్‌పీఎస్ నాయకులు సింగారం రమేష్, మచ్చ ఉపేందర్, లాలయ్య తదితరులు జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారిని కలిసి అభినందనలు తెలిపారు.

## సిద్ధార్థ, శివ సాయి ఐటిఐటలో వాకిన్ అడ్మిషన్స్

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:
పట్టణంలోని సిద్ధార్థ, శివ సాయి ఐటిఐలలో వాకిన్ అడ్మిషన్లు జరుగుతున్న కారణంగా ఇంటర్, డిగ్రీలలో ఫెయిల్ అయిన విద్యార్థులు తమ యొక్క విద్యా సంవత్సరం వృథా కాకుండా ఐటిఐలలో చేరడానికి అడ్మిషన్ల కొరకు తమ యొక్క అన్ని ఒరిజినల్ షర్టిఫికెట్స్‌ని తీసుకొని ఈనెల 28వ తేదీలోపు సిద్ధార్థ ఐటిఐ కళాశాలలో సంప్రదించి ఈ యొక్క సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని కాలేజీ ప్రిన్సిపాల్ కట్టా మోహన్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## సామాజిక సేవతో నాయకత్వ లక్షణాలు

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్రీనివాస్‌నాయక్

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 24 ప్రభాతవార్త*

విద్యార్థుల్లో సామాజిక సేవలో పాల్గొనడం ద్వారా నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బి.శ్రీనివాస్‌నాయక్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ 1, 2 ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అనంతరం ఎన్ ఎస్ఎస్ వాలంటీర్ల సమావేశంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు జాతీయ సేవా పథకం లక్ష్యం తెలుసుకొని అందులో సభ్యుడిగా చేరి సామాజిక సేవా కార్య క్రమాల్లో



పాల్గొనాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో స్వచ్ఛత హిసేవా అవగాహనతోపాటు ప్లాస్టిక్ నిర్మూలన, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రామారావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు బాలరాజు, నాగార్జున, ప్రియాంక, డాక్టర్ నగేష్, లక్ష్మినారాయణ, వెంకటేశ్వర్లు, స్వాతి, శ్రీనివాస్, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




## స్వచ్ఛ హుజూర్‌నగర్ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### - మున్సిపల్ కమీషనర్ యాకూబ్ పాషా

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 24 ప్రభాతవార్త*

స్వచ్ఛ హుజూర్‌నగర్ సాధనకై పట్టణ పౌరులందరు కృషి చేయాలని మున్సిపల్ కమీషనర్ ఎస్‌కె.యాకూబ్ పాషా అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలోని గ్రీన్ ఉడ్ పాఠశాలలో స్వచ్ఛత హి సేవ -2024 కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు పారిశుద్ధ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్త చెదారం ఎక్కడ పడితే అక్కడ వేయవద్దని, ప్రతిరోజు చెత్త ట్రాక్టర్ల ద్వారా చెత్తను సేకరిస్తున్నామన్నారు. హుజూర్‌నగర్ పట్టణ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు చెత్తను డబ్బాలలో నిల్వ చేసి చెత్త ట్రాక్టర్లలో వేసి స్వచ్ఛ




హుజూర్‌నగర్‌సాధనకు సహకరించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ నైతిక బాధ్యతగా ప్రతి ఒక్కరు భావించాలన్నారు. మొక్కలను నాటి వాటిని సంరక్షించాలన్నారు. విద్యార్థులకు తడి, పొడి చెత్తతోపాటు కంపోస్ట్ ఎరువు ఎలా తయారు చేయాలో చక్కగా వివరించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఉడ్ పాఠశాల ప్రిన్సిపాల్ తుమ్మ లుర్దుమరెడ్డి, ప్రభుత్వ బాలికల పాఠశాల హెచ్ఎం లతీఫ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మెరిగె అశోక్, మున్సిపల్ ఈఈ రాజశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితలు పాల్గొన్నారు.

## సామాజిక సేవ విద్యార్థుల జీవన విధానం కావాలి

### - ప్రియదర్శినీ విద్యా సంస్థల కరస్పాండెంట్ పశ్య శ్రీనివాసరెడ్డి

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 24 ప్రభాతవార్త*



సామాజికసేవ అనేది విద్యార్థుల జీవన విధానంలో భాగం కావాలని ప్రియదర్శినీ విద్యా సంస్థల చైర్మన్ పశ్య శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఎన్ఎస్ఎ స్వ్యవ స్థాపక దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సామాజిక సేవ అల వడితేనే ఒక మంచి సమాజాన్ని నిర్మించిన వారమవుతామని అన్నారు. సమాజసేవ దేశసేవ గొప్పవన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న సామాజిక కార్యక్రమాల్లో స్వచ్ఛత కార్యక్రమాల్లో విద్యార్థులు విధిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు జక్కుల రమేష్‌యాదవ్, పోతప్రగడ శిరీష, లక్ష్మణ్‌రావు, డిగ్రీ, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ మట్టపల్లి రవీందర్, సిహెచ్.బాలసైదులు, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తితో రాణించాలి

### - సిఐ జి.చరమందరాజు

*హుజూర్‌నగర్‌రూరల్ సెప్టెంబర్ 24 ప్రభాతవార్త*



క్రీడా స్ఫూర్తితో ఆటల్లో రాణించినట్లుగా జీవితంలో ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని హుజూర్‌నగర్ సిఐ జి.చరమందరాజు అన్నారు. మంగళవారం మండలంలోని కరక్కాయలగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హుజూర్‌నగర్ డివిజన్ పాఠశాలల వాలీబాల్, ఖోఖో పోటీలను ఆయన ప్రారంభించడంలో భాగంగా క్రీడా జ్యోతిని వెలిగించి ఒలంపిక్ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ ఆటల పోటీల్లో పాల్గొనడం వల్ల విద్యార్థులకు క్రీడాస్ఫూర్తి, నైపుణ్యం, క్రమశిక్షణ అలవడతాయన్నారు. ఈ సందర్భంగా బాలుర విభాగం అండర్ 14, 17 క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు సైదానాయక్, చత్రునాయక్‌తోపాటు స్కూల్ ఫెడరేషన్ కార్యదర్శి దేవిశెట్టి రవి, ఇంఛార్జ్ హెచ్ఎం బొల్లం వెంకటేశ్వర్లు, రిటైర్డ్ హెచ్ఎం అంకతి అప్పయ్య, లక్ష్మినారాయణ, మాజీ సర్పంచ్ కీతా జయమ్మ, ధనమూర్తి, మాజీ ఎంపిటిసి మచ్చ వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులు మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విజయదుర్గ ఆలయంలో 12 వసంతాల మహోత్సవాలు

### - అక్టోబర్ 3 నుండి 13 వరకు దేవీ నవరాత్రులనిర్వహణకు ఏర్పాట్లు
### - ఆలయ కమిటి ప్రముఖులతో ఏర్పాట్లపై సమీక్ష



*నేరేడుచర్ల సెప్టెంబర్ 24 ప్రభాతవార్త*

నేరేడుచర్లలోని శ్రీ విజయదుర్గ ఆలయంలో అక్టోబర్ 3 నుండి 13 వరకు విజయవాడలోని కనకదుర్గ ఆలయంలో పోలి ఉండే విధంగా తెలంగాణలో ఎక్కడ జరపని విధంగా 12 వసంతాల ఉత్సవాలు దేవీ నవరాత్రుల మహోత్సవాలు నిర్వహించడానికి మంగళవారం ఆలయ కమిటి పుర ప్రముఖులతో ఆలయ ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఆలయం నిర్మించి 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆలయంలో మెరుగైన సౌకర్యాలు కల్పించామని, ఆలయానికి నూతనంగా రంగులు వేసి ముస్తాబు చేశామని, గతంలో వలె ఘనంగా వైభవంగా దేవీ నవరాత్రి ఉత్సవాల్లో 12 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కుంభాభిషేకం నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు, గతంలో వలె అమ్మవారికి ప్రతినిత్యం అలంకరణ, బతుకమ్మ, కుంకుమార్చనలు, చండీ యాగాలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు,దాతలు సహకరించాలని ఆలయ కమిటి చైర్మన్ కొణతం ఆదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొణతం చిన వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్‌లు కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాచకొండ రామ్మోహన్‌రావు, అయ్యప్ప స్వామి శాశ్వతధర్మకర్త కొణతం కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, సోమప్ప ఆలయ కమిటి చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, రాచకొండ నాగమాధవరావు, కట్ట గణేష్‌రెడ్డి, రాగిరెడ్డి గోపాల్‌రెడ్డి, కట్ట వెంకటరెడ్డి, కాంపల్లి వెంకటరెడ్డి, పాండునాయక్, బాల వెంకటేశ్వర్లు, ఆకారం వెంకటేశ్వర్లు, అల్లు శేఖర్, పూర్ణ చంద్రారెడ్డి, ఆరె కృష్ణారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, మాశెట్టి సైదయ్య, రాచకొండ అజయ్, దొంతిరెడ్డి వెంకటరమణారెడ్డి, యారవ సురేష్, దుర్గారావు, గుండ్రెడ్డి సైదిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, వెంకటరెడ్డి, నాగేశ్వరరావు, వేణుగోపాల్‌రెడ్డి, కంభం సైదిరెడ్డి, నక్క రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ధరణి ఉద్యోగుల సంఘం నుండి ఆపరేటర్ జగదీష్ తొలగింపు

### - రాష్ట్ర ధరణి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చెన్నగాని పురుషోత్తం

*హుజూర్‌నగర్‌రూరల్ సెప్టెంబర్ 24 ప్రభాతవార్త*



ధరణి ఆపరేటర్ వత్సవాయి జగదీష్‌పై వచ్చిన భూ బదలాయింపు ఆరోపణలు రుజువు కావడంతో ఆయనను ధరణి ఉద్యోగుల సంఘం నుండి తొలగిస్తున్నట్లు తెలంగాణ ధరణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెన్నగాని పురుషోత్తం మంగళవారం తెలిపారు. ధరణి ఉద్యోగులందరు 2018 సంవత్సరం నుండి నేటివరకు చిత్తశుద్ధితో పని చేస్తున్నామని, ధరణి ఉద్యోగులందరికీ నెల నెల జీతాలు రాకున్నా ప్రభుత్వం మీద నమ్మకంతో మా విధులను నిర్వహిస్తున్నామని మాలోకొంత మంది స్వార్ధపూరితంగా చేసిన తప్పులకు మిగిలిన ఉద్యోగులందరినీ తప్పుడు కోణంలో చూడటం సబబుకాదని అన్నారు. వత్సవాయి జగదీష్‌ను విచారించి చట్టపరమై చర్యలు తీసుకోవాలని కోరారు. ధరణి ఆపరేటర్ వత్సవాయి జగదీష్‌పై వచ్చిన భూ బదలాయింపు నేరం నిరూపణ అయినందున ఆయన చర్య ధరణిఉద్యోగుల మనోధైర్యాన్ని దెబ్బతీసి ఉద్యోగులందరు అవినీతి పరులుగా భావించే పరిస్థితిగా మారుతుండటం బాధాకరమన్నారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కొనగాల మహేష్ ఆదేశాల మేరకు సంఘం నుంచి ధరణి ఆపరేటర్ జగదీష్‌ను బహిష్కరిస్తున్నామని తెలిపారు.

## గురు కులాల నైట్ వాచ్‌మెన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా రాములు

*మఠంపల్లి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త*



సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలల వాచ్‌మెన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా గ్రామానికి చెందిన ఏశమల్ల రావులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుమంగళవారం రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా మీద నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. వాచ్‌మెన్‌ల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని, వారికి ఎప్పుడు అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు.

## రేవూరు ఉన్నత పాఠశాలలో ఆరోగ్య శిబిరం

*మేళ్లచెరువు సెప్టెంబర్ 24 ప్రభాతవార్త*




మండలంలోని రేవూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాల్లో భాగంగా ఆరోగ్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు చేశారు. ఉచితంగా మందులను అందజేశారు. విద్యార్థులందరు ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమాల్లో కాంపాటి వెంకటేశ్వర్లు, షేక్ ఫాతిమా, అరుణ, శైలజ, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణాన్ని ఆపండి

## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్‌కు వినతి

తిరుమలగిరి 24 ప్రభాతవార్త

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రం వలిగొండ-తొర్రూర్ రోడ్డులోని తెలంగాణ చౌరస్తాలో హైవే రోడ్డుపై నిర్మించనున్న అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణాన్ని ఆపించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్‌కు అఖిలపక్షం ఆధ్వర్యంలో మంగళవారం బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో వినతి పత్రం అందజేశారు. అండర్ పాస్ నిర్మించడం వల్ల తిరుమలగిరి పాత గ్రామానికి ఎక్స్ రోడ్‌కు మధ్యన గోడ పెట్టినట్లుగా ఉంటుందని వివరించారు. ఎక్స్ రోడ్ ప్రాంతంలో రోడ్డు పక్కన బండ్లు పెట్టుకోని చిరు వ్యాపారం చేసుకునే వారు, షాపులలో వ్యాపారం నిర్వహించే వ్యాపారులు సుమారు 1000 కుటుంబాల



వరకు వ్యాపారం దెబ్బతిని వీధిన పడతారని తెలిపారు. అండర్ పాస్ లేకుండా సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు చేసి లేదా బైపాస్ మార్గం ద్వారా వెళ్లే విధంగా చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో కొమ్మినేని సతీష్‌కుమార్, సుంకరి జనార్ధన్, రాంప్రభు, మధు, రమేష్ పాల్గొన్నారు.

# రాజాపేటలో స్వచ్ఛందంగా సభ్యత్వ నమోదు

## -సభ్యత్వ ప్రముఖ్ దాచేపల్లి శ్రీనివాస్

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలో బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు పట్ల ప్రజలు ఆసక్తి చూపుతో స్వచ్ఛందంగా తీసుకుంటున్నారని సభ్యత్వ ప్రముఖ్ దాచేపల్లి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం రాజాపేట పట్టణ కేంద్రంలోని 99వ బూత్‌లో అధ్యక్షులు బిర్రు సురేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా దాచేపల్లి శ్రీనివాసులు మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో మోదీ ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై గతంలో కంటే ఎక్కువ సభ్యత్వం కానుందన్నారు. బేగంపేట గ్రామంలో కూడా 105 బూతులో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. రాజాపేట మండల పార్టీ అధ్యక్షులు



దాచేపల్లి రాజు ఆధ్వర్యంలో మండలంలో పలు గ్రామాల్లో సభ్యత్వ నమోదు ముమ్మరంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాజాపేట మండలం పార్టీ ప్రధాన కార్యదర్శి గాండ్ల నర్సింగరావు, కాసోజు సంపత్, దిడ్డి సత్యనారాయణ, సాధనబోయిన శంకర్, బిర్రు సురేష్, యువ మోర్చా అధ్యక్షులు శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కూలిన 300 సంవత్సరాల నాటి ఆలయం గోడ

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలోని అతి పురాతన మహిమగల సుమారు 300 సంవత్సరాల కాలం నాటి శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయం మఠం గోడ సోమవారం సాయంత్రం భారీ వర్షానికి కూలింది. సుమారు గంటపాటు భారీ వర్షం కారణంగా ఆలయం గోడ మూల వద్ద అకస్మాత్తుగా కూలింది. అదే సమయంలో సాయంకాలం ఆలయంలో దీపారాధన కోసం వచ్చిన వంశపారంపర్య ఆలయ అర్చక స్వాములు మఠంల రామేశ్వర్ దాస్ మహంత్ ఈ విషయాన్ని గమనించారు. ఈ సంఘటన తెలిసిన భక్తులు, గ్రామస్తులు బాధను వ్యక్తం చేస్తూ ఆందోళన చెందుతున్నారు. వచ్చేనెల అక్టోబర్ 4వ తేదీ నుండి ఆలయ పునర్నిర్మాణ పనులను చేపట్టేందుకు



ఇటీవలనే సిద్ధమైనట్లు ఆలయ వంశపారంపర్చ అర్చక స్వాములు మఠంల సత్యనారాయణ దాస్ మహంత్ తెలిపారు. ఆలయ దర్శనానికి, సమీపం వద్దకు వెళ్లే భక్తులు జాగ్రత్తపడాలని, ఈ విషయాన్ని గమనించాలని సదరు ఇద్దరు అర్చకులు తెలిపారు.

# బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలంటూ ప్రత్యేక పూజలు

రాజాపేట ప్రభాతవార్త:



ఆలేరు ఎమ్మెల్యే, ప్రజల మనిషి, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి రావాలంటూ రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడిశెట్టి సురేష్ మంగవారం యాదగిరిగుట్టపైన శ్రీలక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బీర్ల ఐలయ్యను కలిసి శ్రీ స్వామివారి పూలమాలతో సత్కరించి అభిషేక లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వడం వల్ల ఆలేరు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని మేడిశెట్టి సురేష్ అన్నారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

## -ఎంపీడీవో నాగవేణి

రాజాపేట ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతతో భాగస్వామ్యం కావాలని, అప్పుడే కొన్ని వ్యాధులు దరి చేరవని ఎంపీడీవో నాగవేణి అన్నారు. మంగళవారం రాజాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద స్వచ్ఛత హి సేవా పక్షోత్సవాల సందర్భంగా పాల్గొని మాట్లాడారు. ఎంపీఓ కిషన్, వైద్య సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, ఇతరులు పాల్గొన్నారు.

# రేషనలైజేషన్ జీవో 25 నిబంధనలను మార్చాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

రేషనలైజేషన్ జీవో 25 నిబంధనలు మార్చాలని అశ్శాస్త్రీయమైన సర్దుబాటు ప్రక్రియను నిలుపుదల చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా జిహెచ్‌ఎం అసోసియేషన్ కోశాధికారి రవీందర్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సర్దుబాటులో బదిలీ అయిన ఎస్జీటీలను రిలీవ్ చేయాలని, తరగతికి ఒక గది, తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండి విద్యార్థులను వారి తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాల వైపు ఆకర్షించవలసి ఉండగా అశాస్త్రీయమైన జీవో 25 అమలు చేయాలని, విద్యాశాఖ సంచాలకులు, జిల్లా కలెక్టర్‌ను ఆదేశించడానికి ఉపాధ్యాయ సంఘాల తరపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక పాఠశాలలో 11 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు, అదేవిధంగా 60 మంది విద్యార్థులకు కూడా ఇద్దరే విద్యార్థులు కేటాయించాలని పేర్కొనడం అసంబద్ధమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టీయుటిఎస్ మండల ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్ రెడ్డి, టీఎస్‌యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పరశురాం, డిటిఎఫ్ జిల్లా బాధ్యులు శ్రీశైలం, తుర్కపల్లి మండలంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాలు, జిహెచ్‌ఎం అసోసియేషన్, పిఆర్టఈయు టిఎస్, యుటిఎఫ్, డిటిఎమ్, టియుపిఎస్ పాల్గొన్నారు.






# చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

తిరుమలగిరి 24 ప్రభాతవార్త



..మున్సిపాలిటీలోని మాలిపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ తిరుమలగిరి పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పారుపెల్లి సతీష్ పిల్లల నూతన పట్టు వస్త్రాల అలంకరణ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ మంగళవారం హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఎస్.రఘునందన్‌రెడ్డి, కల్లెట్లపల్లి ఉప్పలయ్య, వీరయ్య, సురేందర్, తెడ్డు భాస్కర్, శోభన్‌బాబు, మూల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా అధికారి

తిరుమలగిరి 24 ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని 1,7 అంగన్‌వాడీ కేంద్రాలను జిల్లా డిడబ్ల్యూఓ నర్సింగరావు మంగళవారం తనిఖీ నిర్వహించారు. రికార్డులను పరిశీలించారు. మెను ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందించాలని చెప్పారు. ఆయన వెంట అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కందుకూరు మంగమ్మ ఉన్నారు.

# కన్నుల పండువగా ముగ్గుల ప్రదర్శన

మేళ్లచెరువు సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



మండలంలోని నల్లబండగూడెం గ్రామంలో మంగళవారం స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమాల్లో భాగంగా ముగ్గుల ప్రదర్శన, పారిశుద్ధ్య అవగాహన ర్యాలీలు, గ్రామ స భలు, పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో బండి రామకృష్ణతోపాటు ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, గ్రామ పంచాయితీ సిబ ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు పాల్గొన్నారు.

# వెంకట రామాపురంలో పారిశుద్ధ్య సిబ్బందికి సన్మానములు

మేళ్లచెరువు సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

మండలంలోని వెంకటరామాపురం గ్రామంలో మంగళవారం స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాల్లో భాగంగా ప్రతినిత్యం పురవీధులను పరిశు భ్రపరుస్తున్న గ్రామ పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులకు గ్రామ పంచాయితీ తరుపున, ప్రజల తరపున సన్మానించారు. గ్రామాన్ని ప్రతిరోజు ప్రత్యేక శ్రద్ధతో పరిశుభ్రపరుస్తున్నారని సిబ్బందిని అభినందించారు. ఈ కార్య క్రమాల్లో ఆకాశపు పవన్‌కుమార్‌తోపాటు వివిధ శాఖల సిబ ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

డిఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్



**కట్టంగూర్,సెప్టెంబర్ 24,ప్రభాతవార్త** సీజనల్ వ్యాధులపై వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి(డిఎంహెచ్) పుట్ల శ్రీనివాస్ వైద్యసిబ్బందికి సూచించారు. ఈమేరకు మంగళవారం ఆయన కట్టంగూర్ మండలకేంద్రంలోని ప్రాథమిక వైద్యఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించి సిబ్బంది పనితీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన వైద్య సిబ్బందికి పలు సలహాలు,సూచనలు అందజేశారు. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్న నేపథ్యంలో వైద్యసిబ్బంది నిరంతరం అప్ర మత్తంగా ఉండాలని, గ్రామీణ ప్రాంతాల్లో సంబంధిత సిబ్బంది నిత్యం అందు బాటులో ఉంటూ పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రతపై ప్రజలకు వివరించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు పెరిగేలా ప్రోత్సహించాలని సూచించారు. ఆసుపత్రుల ఆవరణను పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారిణి డాక్టర్ బి.శ్వేతను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఎ నర్సింహారావు,హెల్త్ సూపర్వైజర్లు అలివేలు మంగ, ఉపేంద్ర,స్టాఫ్ నర్స్ రాజమ్మ, ఫార్మసిస్టు శేఖర్, హెల్త్ అసిస్టెంట్ కొన్‌రెడ్డి నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుంతలమైన రోడ్లు మరమ్మత్తులు చేపట్టాలి

*కట్టంగూర్,సెప్టెంబర్ 24,ప్రభాతవార్త*



కల్మేర నుండి షాపల్లి వరకు గుంతల మయమైన రోడ్డును మరమ్మత్తులు చేపట్టి ఆగిపోయిన బస్సులు పునరుద్ధరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం కట్టంగూరు మండలం పరడ గ్రామ సిపిఎం 20వ శాఖ మహాసభ అమరవీరుల స్మారక భవనంలో జరిగింది ముఖ్యఅతిథిగా హాజరైన వీరారెడ్డి మాట్లాడుతూ కల్మేర నుండి షాపల్లి ఎక్స్ రోడ్‌వరకు వేల గుంతలు పడి రోడ్డు అస్తవ్యస్తంగా తయారైందన్నారు.మరమ్మతులు చేపట్టాలని అనేకమార్లు అధికారులకు,ప్రజాప్రతినిధులకు విన్నవించిన ఎలాంటి స్పందన లేదన్నారు.రోడ్డు మరమ్మతులు చేపట్టి ఆగిపోయిన నల్లగొండ నుండి నక్కలపల్లి వరకు ఆర్టీసీ బస్సులు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.రక్షిత మంచినీటి పైపులైన్ డ్యామేజీ అవుతూ మంచినీరు కలుషిత వుతుందని వాటిని మరమ్మత్తులు చేపట్టే పరిస్థితి లేదన్నారు. అనంతరం సిపిఎం శాఖ కార్యదర్శిగా కాసర్ల భిక్షంరెడ్డి, సహాయ కార్యదర్శిగా దండెంపల్లి నరసింహులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంజి మురళీధర్, దండెంపల్లి సత్తయ్య, మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, మండల కమిటీ సభ్యులు కొండూరు సత్తయ్య, శాఖ సభ్యులు చెడిపల్లి అయ్యన్న, కొండూరు లింగయ్య, కస్పరాజు పిచ్చయ్య, దూదిమెట్ల గురువయ్య, పోతరాజు లింగయ్య పాల్గొన్నారు.

## వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డు బ్రేక్ చేసిన నారాయణపురం వాసి



**సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త** వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డును నారాయణపురం మండల వాసి బ్రేక్ చేశారు. 15.8 సెకండ్లల్లోనే భారతదేశ రాష్ట్రాలు, రాజదానుల పేర్లను డా॥రాపర్తి నవీన్‌కుమార్ –శ్వేతల కుమారుడు రాపర్తి మనుశ్రీరామ్ బ్రేక్ చేశాడు. మిర్యాలగూడలోని సంస్కృతి పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న 8 సం.రాల వయస్సు గల మనుశ్రీరామ్ 15.8 సెకండ్లలోనే దేశంలోని రాష్ట్రాలు, రాజదానుల పేర్లు చెప్పి రికార్డు బ్రేక్ చేశారు. ఆన్‌లైన్‌లో పోటీలు నిర్వహించగా మను శ్రీరామ్‌కు సంస్థ నిర్వాహకులు కొరియర్ ద్వారా అవార్డును పంపించడం జరిగింది. ఈ ఘనత సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, ప్రముఖులు అభినందించారు.

## నూతనంగా ఎన్నికైన పిఆర్‌టియు కమిటి

*రామన్నపేట, సెప్టెంబరు24 ప్రభాతవార్త*

పిఆర్‌టియు టిఎస్ రామన్నపేట మండల శాఖకి జరిగిన ఎన్నికలలో అద్యక్షుడిగా కె లింగాచారి,ప్రదాన కార్యదర్శిగా అబ్దుల్ రహీం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అదికారులు మాదవరెడ్డి, బిక్కు నాయక్ తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అద్యక్ష ప్రదాన కార్య దర్శులు జాలిగామ రామ్మోహన్ రావు,ధర్మాలకు వెంకటయ్య పాల్గొన్నారు. వీరితోపాటు రాష్ట్ర అసోసియేషన్ అద్యక్షులు ఉమ్మడి నల్లగొండ జిల్లా అద్యక్ష ప్రదాన కార్యదర్శులు కోమటిరెడ్డి నరసింహారెడ్డి, ముదిరెడ్డి నిరంజన్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేషన్ అద్యక్షులు ఉపేందర్, విజయ్‌కుమార్, రాజన్ బాబు, జిల్లా మండల శాఖ కార్యవర్గ సభ్యులు ,నాయకులు పాల్గొన్నారు.

## ఎంకెఆర్‌లో ఘనంగా జాతీయ సేవా పథకం ( ఎన్ఎస్ఎస్ ) దినోత్సవం

*దేవరకొండ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:*



పట్టణంలో ఎంకెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రమావత్ రవి మాట్లాడుతూ విద్యార్థు లు విద్యార్థి దశ నుంచే సేవాభావం పెంపొందించుకోవడానికి ఎన్ఎస్ఎస్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు ఎన్ఎస్ఎస్‌లో చేరి సామాజిక సేవతోపాటు నాయకత్వ లక్షణాలు పెంపొందించు కోవచ్చున్నారు. జాతీయ సేవాపథకంలో చేరి సమాజానికి తమ వంతు సప ాకారాన్ని అందించాలని విద్యార్థులకు ఆయన పిలుపునిచ్చారు. ఈకార్య క్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.పృథు, ఎన్ఎస్ఎస్ అధికారులు మకట్ లాల్, ఎస్‌కె. అరిఫా, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాదంలో ప్రయాణికుడికి తీవ్ర గాయాలు

*డిండి, సెప్టెంబర్ 24,ప్రభాతవార్త*



బస్సు ప్రమాదంలో ప్రయాణికుడు తీవ్రంగా గాయపడిన సంఘటన డిండి మండలకేంద్రంలోని ఆర్టీసి బస్టాండ్ ప్రాంగణంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి డిండి ఎస్ఐ రాజు అందించిన వివరాల ప్రకారం డిండి మండలకేంద్రానికి చెందిన సింగజోజి సత్యనారాయణ దేవరకొండలో నివాసం ఉంటూ వ్యాపార నిమిత్తం నిత్యం డిండికి వస్తుంటారు. ఆ తరుణంలో మంగళవారం ఆయన డిండిలో పని ముగించుకొని సాయంత్రం డిండి బస్టాండ్‌లో అచ్చంపేట డిపోకు చెందిన ఎపి 29జడ్ 0357 నెంబర్‌గల బస్సు ఎక్కుతుండగా, రాడ్ విరిగి కిందపడిపోయిన సమయంలో వెనుకటైరు సత్యనారాయణ కుడికాలుపై వెళ్లడంతో కాలు నుజ్జునుజ్జయింది. వెంటనే అక్కడవున్నవాళ్లు ఆయనను కల్వకుర్తి ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు డిండి ఎస్ఐ రాజు తెలిపారు.

## మండల విద్యాధికారిగా అంబటి అంజయ్య

*కట్టంగూర్, సెప్టెంబర్ 24,ప్రభాతవార్త*



మండల విద్యాశాఖాధికారిగా మండలకేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్యను నియమిస్తూ పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీచేశారు. ఈమేరుకు మంగళవారం విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారంలో మండలంలో సీనియర్ ప్రధానోపాధ్యాయులైన కట్టంగూర్ హైస్కూల్ జిహెచ్ఎం అంబటి అంజయ్యను నియమిస్తూ ఉత్వర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు మండల విద్యాశాఖాధికారిగా పనిచేస్తున్న మేక నాగయ్యను నకిరేకల్ మండలానికి ఎంఈఓగా నియమిస్తూ మిగతా ఇన్‌చార్జులుగా ఉన్న మండలాల్లో ఆయా పాఠశాలల్లో సీనియర్ ప్రధానోపాధ్యాయులను నియమిస్తూ ప్రభుత్వం ఉతర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా పలువురు నూతన ఎంఈఓగా నియమితులు కానున్న అంబటి అంజయ్యను అభినందించారు. అదేవిధంగా ఇంతకాలం పనిచేసిన ఎంఈఓ మేక నాగయ్య సేవలను పలువురు అభినందిస్తున్నారు.

## క్రీడా పోటీలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

*హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 24:*



క్రీడా పోటీలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని హాలియా ఎస్.ఐ. సతీష్‌రెడ్డి, ఎమ్ఈవో బాలునాయక్‌లు అన్నారు. బుధవారంన భగత్ సింగ్ జయంతి ఉత్సవాల సందర్భంగా హాలియా జెడ్‌పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించే నియోజకవర్గ స్థాయి బాల బాలికలకు క్రీడా పోటీలను వారు ప్రారంబించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ క్రీడా పోటీల ద్వారా విద్యార్థిని విద్యార్థులకు స్నేహపూరిత వాతావరణం, పోటీతత్వం ఏర్పడు తుందని అన్నారు. అనంతరం భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుల, కార్యదర్శులు అకారపు నరేష్, కంభంపాటి శంకర్, ఇన్‌చార్జ్ హెచ్ఎమ్ సైదులు, పీడీ వెంకట్‌రాంరెడ్డి, పీఈటీలు పరమేష్, రమేష్, నరేష్, రామచంద్రం, రాజేష్, కోటి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవ వేడుకలు

*బీబీనగర్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త*




మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ సైనిక శిక్షణ కళాశాలలో ఎన్ఎస్ఎస్ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ జి.నిరూప ప్రారం భించగా స్వచ్ఛ భారత్, ఆడ పిల్లల సంరక్షణ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ భారత్‌పై ప్రతిజ్ఞ, గీతం, స్వచ్ఛ భారత్ నాట్య ద్రపర్శన తదితరాలను నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనపర్చిన ఎన్ఎస్ఎస్ క్యాడెట్లకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. రహీంఖాన్‌గూడలో ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పిస్తూ ప్లే కార్డుల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా॥రూప, డా॥శ్రీలత, ప్రొగ్రాం ఆఫీసర్లు పావని, స్రవంతి తదితరులున్నారు.

## తెలంగాణ ఉద్యమ కారుడు బొడిగె లక్ష్మయ్య మృతి తీరనిలోటు

లక్ష్మయ్య పార్థీవ దేహాన్ని బీబీనగర్ ఎయిమ్స్‌కు అందించిన కుటుంబ సభ్యులు



**బీబీనగర్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త** తెలంగాణ ఉద్యమ కారులు బొడిగె లక్ష్మయ్య మరణం సామాన్య ప్రజానీకానికి తీరనిలోటని టిడబ్ల్యూజెఎఫ్ రాఊష కార్యదర్శి కొలుపుల వివేకాంనద అన్నారు. యశోద ఆస్పత్రిలో అనారోగ్యంతో మృతి చెందిన లక్ష్మయ్య భౌతిక కాయాన్ని బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రి వద్ద మృతదేమంపై పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాధిగా ప్రజలకు అనేక రకమైన సేవలు అందించారన్నారు. వైద్య విద్యార్థుల కోసం భౌతిక కాయాన్ని ఎయిమ్స్‌కు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు పేరబోయిన నర్సింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల జలందర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దిగోజు నాగాచారి, ఎల్లంల వెంకటేశం తదితరులున్నారు.

# గ్రామీణ ప్రాంతాలకు వేరువేరుగా తహసీల్దార్ కార్యాలయాల ఏర్పాటు అవసరం

## -పెండింగ్ కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీకి సిద్ధం చేయాలి

## -మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

*నల్లగొండ, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:*

నల్లగొండ పట్టణం, గ్రామీణ ప్రాంతాలకు వేరువేరుగా తహసీల్దార్ కార్యాలయాల ఏర్పాటు అవసరమని రాష్ట్ర రోడు ్ల, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఇందుకు గాను ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని ఆయన జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డిని ఆదేశించారు. మంగళవారం మంత్రి నల్లగొండ తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.1లక్ష116ల చొప్పున 117 చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ నల్లగొండ నియోజకవర్గానికి సంబంధించి ఇంకా 200 కల్యాణ లక్ష్మి చెక్కులు పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే వాటిని పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నల్లగొండ జనాభా 2లక్షలు దాటడం, ప్రస్తుత తహసీల్దార్ కార్యాలయంపై పని ఒత్తిడి, కనగల్, తిప ్పర్తి మండలాల నుండి నల్లగొండ తహసీల్దార్ పరిధిలో గ్రామాలు కలవడం, నల్లగొండ జిల్లా కేంద్రం కావటం. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని నల్లగొండ పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు వేరువేరుగా తహసీల్దార్ కార్యాలయాలను ఏర్పాటు చేయాల్సి న అవసరం ఉందని అన్నారు. నల్లగొండ ప్రత్యేక తహసీల్దార్ కార్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వానికి వెంటనే ప్రతిపాదనలు పంపించాలని ఆయన జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డిని ఫోన్ ద్వారా ఆదేశించారు. ప్రస్తుత తహసీల్దార్ కార్యాలయాన్ని రూ.25లక్షల ఎంఎల్‌ఏఎస్‌డీఎఫ్ నిధులతో పూరి ్త స్థాయిలో ఆధునీకరించేందుకు చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా మీటింగ్ హాల్ మరమ్మతులు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, టాయిలెట్స్‌తో పాటు అన్ని గదులను ఆధునీకరించడం, ఏసీ సౌకర్యం అవసరమైన సౌకర్యాలు అన్నింటిని కల్పించాలని, ఇందుకు అంచనాలను రూపొ ందించాలని పం చాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ధరణి దరఖాస్తుల పరిష్కారం బాగుందని, రా ష్ట్రంలోనే నల్లగొండ జిల్లా ధరణి దరఖాస్తుల పరిష్కారంలో ముందు ఉందని తెలిపారు. ముఖ్యంగా గత ప్రభుత్వం హాయాం నుండి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 27,000 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, జిల్లా కలెక్టర్ చొరవతో వాటిని పరిష్కరించి ఆ సంఖ్యను 4000కు తీసుకరావడం జరిగిందని, ప్రత్యేకించి నల్లగొండ తహసీల్దార్ కార్యాలయానికి సంబంధించి 1400దరఖాసు ్తలతో 1100 ఇది వరకే పరిష్కరించడం జరిగిందని, మిగిలినవి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పని నిమిత్తం కార్యాలయాలకు వచ్చే ప్రజలను ఇబ్బంది పెట్టకుండా చూసుకోవాలని, ఎవరైనా పేదవారికి ఇబ్బంది కలిగించినట్లయితే తమ దృష్టికి తీసుకరావాలని ఆయన చెప్పారు. గతంలో ధరణిలో అనేక రకాల అక్రమాలు జరిగాయని వీటిని దృష్టిలో ఉంచుకొని తమ ప్రభుత్వం సాధ్యమైనంత వరకు సమస్యలు లేకుండా పరిష్కరించేందుకు దరణి స్థానంలో భూమాతను తీసుకరావాలని ఆలోచిస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా సమస్యలను సులభంగా పరిష్కరించేందుకు అవకాశం ఉన్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జీ ఆర్డీవో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, నల్లగొండ తహసీల్దార్ శ్రీనివాస్, మున్సి పల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు, నాణ్యమైన భోజనాన్ని అందించాలి

## -విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

## -జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

*నల్లగొండ, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:*

రెసిడెన్షియల్ పాఠశాలలు, కెజీబీవీలు, సంక్షేమ వసతి గృహాలు అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న మధ్యాహ్న భోజనం విషయంలో పూర్తి నాణ్యత ఉండాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన నల్లగొండ జిల్లా కేంద్రంలోని బోయవాడ పట్టణ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి 6,7వ తరగతి విద్యార్థులతో ముఖాముకి మాట్లాడారు. విద్యార్థులకు అందిస్తున్న చదువు, భోజనం, అలా ్పహారం, ఇతర సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అల్పాహారాన్ని తక్కువగా ఇస్తున్నారని, దోమల సమస్య ఉందని, దుప్పట్ల కొరత ఉందని, ప్రత్యేకించి నోట్ బుక్కులు,







యునిఫాం కావాలని విద్యారు ్థలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకవచ్చారు. ఇందుకు జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఎట్టి పరిస్థితులలో మెనూ పాటించాలని, మెనూ ప్రకారం కాకుండా తగ్గించి భోజనం పెట్టినట్లయితే సంబంధితులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. విద్యార్థులు కోరిన వాటన్నింటిని వారం పది రోజుల్లో ఏర్పాటు చేస్తామని, బాగా కష్టపడి చదువుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాల వంటగదిని తనిఖీ చేయడమే కాకుండా మంగళవారం విద్యార్థులకు వడ్డించే ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. కాగా ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారమే అల్పాహారం, భోజనం వడి ్డంచాలని, ఎక్కడ తగ్గించడానికి వీల్లేదని, వారం రోజుల్లో పూర్తి స్థాయిలో మార్పు రావాలని, లేనట్లయితే చర్యలు తీసుకుంటామన్నారు. తక్షణమే పాఠశాలకు అవసరమైన మరమ్మతులు చేపట్టాలని విద్యార్థులు దోమలబారిన పడకుండా తలుపులు, కిటికీలకు జాలీలు ఏర్పాటు చేయాలని,ఎలక్ట్రిక్ పనులు చేయించాలని తరువాత కలర్ వేయించాలని, తక్షణమే నోట్‌బుక్స్, యుణిపాం పంపిణీ చేయాల్సి ందిగా డీఈవోను ఆదేశించారు. పాఠశాలలో అవసరమైన లైట్లను సైతం ఏర్పాటు చేయాలని, చిన్నచిన్న మరమ్మతులు వెంటనే చేపట్టాలని ఇవన్నీ వారంలోపు పూర్తి కావాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాల ఆవరణలో ఉన్న టాయిలెట్స్, మొదటి అంతస్తులో ఉన్న హాల్‌ను తనిఖీ చేసి వాటన్నింటిని ఉపయోగంలోకి తీసుకరావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో అరుంధతి, ఇంచారి ్జ స్పెషల్ ఆఫీసర్ ప్రభాకర్ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

*తిరుమలగిరి 24 ప్రభాతవార్త*

తిరుమలగిరి పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో తుంగతుర్తి నియోజకవర్గంలోని మంచతండా గ్రామానికి చెందిన లకావత్ సోమ్లు, గుండెపురి గ్రామానికి చెందిన పాలకుర్తి వెంకన్నలు గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు మరణించారు. వీరికి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్నందున ప్రమాద భీమా కింద రెండు లక్షల చెక్కులను తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ బాధిత కుటుంబ సభ్యులు లకావత్ జయమ్మ, పాలకుర్తి పద్మలకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా గాదరి కిషోర్‌కుమార్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉండేందుకే ఈ భీమా సదుపాయం కల్పించారని తెలిపారు. పార్టీ సభ్యత్వం పొంది ప్రమాదవశాత్తు చనిపోయిన ప్రతి కుటుంబానికి పార్టీ పక్షాన 2 లక్షల ప్రమాద భీమా అందుతుందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగిన పార్టీ కార్యకర్తలు ప్రమాదవశాత్తు చనిపోతే వారి కుటుంబ సభ్యులకు అండగా నిలిచేందుకు భీమా సదుపాయం కల్పించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు రఘునందన్‌రెడ్డి, తెడ్డు భాస్కర్, సందీప్, భిక్షం పాల్గొన్నారు.



# అడపిల్లలు సమతుల అహారాన్ని తీసుకోవాలి

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 24:*

అడపిల్లలు సమతుల అహారాన్ని తీసుకోవాలని అనుముల మండల స్పెషల్ అఫీసర్ బిక్షపతి అన్నారు. బుధవారం హాలియాలోని కేజీబీవీ పాఠశాలలో పోషణమాసం సందర్భంగా 11 నుంచి 18 సంవత్స రాల అడపిల్లలకు రక్తపరీక్షలను చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తీసుకునే అహారంలో చిరుదాన్యాలు తప్పకుండా ఉండేలా చూసుకోవాలని ప్రతి రోజు సీజన్ వారీగీ దొరికే పండ్లు తినాలన్నారు. ప్రతి రోజు స్కూల్‌లో ఇచ్చే రాగిజావ కూడా తప్పనిసిరగా తీసుకోవాలని, పరిశుభ్రమైన తాగునీరు, పరిశుభ్రధత పాటించాలని తెలిపారు. అనంతరం బాలికలకు హెచ్‌బీ టెస్ట్ చేసి సివియర్ మైండ్ నార్మల్ ఉన్న పిల్లలను గుర్తించి వారికి ఐరన్ టాబ్లెట్స్ అందజేశారు. కార్యక్రమంలో ఏసీడీపీవో సువర్ణ, సూపర్‌వైజర్ సరిత, అంగన్‌వాడీ టీచర్లు కల్పన, పుష్ప, పాఠశాల ప్రిన్సి పాల్ హైమావతి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.